ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 340, పేజీలు : 08+4 వెల : 6.50

మళ్లీ తీవ్రమవుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం
500 మంది విద్యార్థినులపై ప్రొఫెసర్ లైంగిక వేధింపులు



## పిఎం కిసాన్ రూ. 8 వేలకు పెంపు!

**న్యూఢిల్లీ, జనవరి 8:** లోక్‌సభకు జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కేంద్రం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోబోతోంది. దేశవ్యాప్తంగా సన్నచిన్నకారు రైతుల ఓటుబ్యాంకు ఎక్కువ ఉంటున్నందున వచ్చే సీజన్‌నుంచి వారికి అందించే ప్రధాని కిసాన్‌సమ్మాన్‌నిధికింద అందించే సాయాన్ని పెంచాలని నిర్ణయించింది. సాలీనా ప్రస్తుతం ఇస్తున్న ఆరువేల రూపాయలను ఇకపై ఎనిమిది వేలరూపాయలకు పెంచాలన్న యోచనచేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలనుంచి తెలుస్తోంది. మోడీ ప్రభుత్వం పిఎం గరీబ్‌కల్యాణ్ అన్నయోజన పథకం ప్రయోజనాలను కూడా పెంచేందుకు నిర్ణయించింది. ఈ రెండు కీలకపథకాలపైనా సత్వరమే ఒక నిర్ణయం ప్రకటిస్తుందని అంచనా. కేంద్ర ప్రభుత్వం నేరుగా పిఎం కిసాన్‌న ఇది స్కీమ్‌నను అందిస్తోంది. నేరుగా వారి బ్యాంకు ఖాతాలకే జమ అవుతున్నది. పిఎం గరీబ్ కల్యాణ్ యోజన కింద ఐదు కిలోలబియ్యాన్ని ప్రతివ్యక్తికి నెలసరి అందిస్తున్నది. నెలవారీగా ఇచ్చే జాతీయ ఆహారభద్రత చట్టంపరిధిలోని ఆహార ఉత్పత్తులతోపాటు ఈ బియ్యం అదనంగా అందిస్తోంది. ఇక 16వ విడతగా అందించే పిఎం కిసాన్ స్కీంను వచ్చేఫిబ్రవరి, మార్చి 2024లో అందిస్తుంది. అయితే అధికారికంగా ప్రకటన వెలువడక పోయినప్పటికీ కేంద్రం తప్పకుండా పిఎంకిసాన్ నిధిని పెంచుతుందని ప్రభుత్వ వర్గాలనుంచే తెలుస్తోంది.
గత 15వ విడత వాయిదాను గత ఏడాది నవంబరు 15న విడుదలచేసిన సంగతి తెలిసిందే. పేద రైతులకు అదనపు సాయం అందించేందుకు నిర్ణయించింది. యువత, మహిళలకు కూడా తాత్కాలిక బడ్జెట్‌లో ప్రయోజనాలు పెంచాలని నిర్ణయించింది. అలాగే ఎంఎస్‌ఎంఇ రంగానికికూడా ఆర్థికసాయాన్ని పెంచేందుకున నిర్ణయించింది.

## పారదర్శకంగా ఓటర్ల జాబితాల సవరణ



### ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

### వివిధ పార్టీల ఫిర్యాదుతో 5,64,819మందిని అనర్హులుగా గుర్తింపు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎటువంటి గందరగోళం లేకుండా ఓటర్ల జాబితా సవరణకు చర్యలు తీసుకున్నట్లు ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి(సిఇఒ) ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. ఈ ఏడాది ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా 2023 డిసెంబరు9 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించామన్నారు..ఆ తరువాత వచ్చిన దరఖాస్తులను జనవరి 12 లోపు పరిష్కరిస్తామని చెప్పారు.
విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఎటువంటి సందిగ్ధత లేకుండా ఓటరు జాబితాను సవరించేందుకు కార్యచరణ చేపట్టామన్నారు. మరణించిన ఓటర్లు ,నకిలీ కేసులు,ఓటు బదిలీ దరఖాస్తు ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 5,64,819 పేర్లను అనర్హులుగా గుర్తించామన్నారు. కొన్ని నియోజకవర్గాలో భారీ సంఖ్యలో ఆన్‌లైన్ దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయన్నారు. కాకినాడ నగరంలో ఫాం 7 ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశ పూర్వకంగా దాఖలు చేసిన ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసామన్నారు.
చంద్రగిరి నియోజకవర్గంలో ఐపిసి, ఐటీ చట్టాల కింద కేసులు పెట్టామన్నారు. అక్కడ ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది బీఎల్‌వదోలపై చర్యలు తీసుకున్నామన్నారు. పర్చూరులో 10 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసామన్నారు. జీరో డోర్ నంబర్లు ఒకే ఇంటిలో 10మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితాను సవరించామన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలు విశాఖ, ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదయ్యాయన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా ఉంటుందన్నారు.

## అన్ని ఇళ్లకు స్వచ్ఛమైన మంచినీరు

### ఇంటింటికి కొళాయిలక్ష్యం 90% పూర్తి

### మంచినీటి సరఫరాకు రూ. 10,974 కోట్లు

### గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు: సిఎం జగన్



**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన లభిస్తోందని సిఎం జగన్ స్పష్టం చేసారు. జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్ర లక్ష్యాలకు మించి పనిచేస్తోందని తెలిపారు. జలజీవన్ మిషన్‌పై ఆయన అధికారులతో పలు అంశాలపై సమాచారాన్ని తీసుకున్నారు. ఆయా అంశాల్లో వారికి వర్చువల్‌గాను ఆదేశాలను ఇచ్చారు. గ్రామం నుంచి నగరం వరకు స్వచ్ఛమై మంచినీరు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మన ప్రభుత్వంలో నాలుగేళ్ల లక్ష్యంలో ప్రతి ఇంటింటికి కుళాయి ఉండాలన్నదే కీలకమన్నారు. ఇందుకు కేంద్ర సహకారంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రమారమీ 90శాతం వరకు లక్ష్యాలకు చేరుకున్నామన్నారు. ఇంకా మిగిలిన గ్రామాల్లోని అన్ని ఇళ్లకు ఈ ఏడాది ముగింపు నాటికి కల్లా మంచినీటి కుళాయిలు అమర్చి, ప్రతి రోజు ఒకొక్కక్క వ్యక్తికి 55 లీటర్లు చొప్పున నీటి సరఫరా చేయాలన్న లక్ష్యంతో జలజీవన్ మిషన్‌ను అమలు చేయాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇందులో సగం రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తుంది.
రాష్ట్రంలోని గ్రామీణప్రాంతాల్లో 95,66,332 ఇళ్లు ఉండగా వీటిలో 31,93,400 ఇళ్లకు మాత్రమే ఇప్పటి వరకు మంచినీటి కుళాయిలున్నాయి. 63,72,932 ఇళ్ళకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పథకానికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ వద్ద ఇప్పటికి రూ.976కోట్లు అందుబాటులో ఉన్నాయి, అంతేకాకుండా ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడిగా మరో రూ.1,581 కోట్లు కేటాయించాయి. 2021-24 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకానికి రూ.8,417కోట్లు కేటాయింపులు జరుగుతాయని అధికారిక అంచనా. మొత్తంగా ఈ పథకానికి రూ.10,974కోట్లు వ్యయం చేయాల్సి వుంటుంది. ఇందుకు అనుగుణం చేపడుతున్న చర్యలన్ని ప్రణాళికా బద్ధంగా జరగాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. జాతీయ స్థాయిలో మన రాష్ట్రంలోని పలు జిల్లా ర్యాంకులు సాధిస్తుందన్నారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి రాకముందే గ్రామాల్లో మంచి నీటి ససమస్యలు తెలత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు ఉద్దేశించిన పథకం జలజీవన్ మిషన్. ఈ కార్యక్రమం అమలులో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. రాష్ట్ర కేంద్ర ఉమ్మడి నిధులతో ఈ పథకం అమలు జరుగుతుంది. రాష్ట్రాల వారిగా పథకం అమలు జరుగుతున్న తీరుపై కేంద్రం ర్యాంకులు ప్రకటిస్తోంది. కేంద్రజలశక్తి శాఖ పరిధిలోని మంచినీరు, శుద్ధీకరణ విభాగం జలజీవన్‌మిషన్ సర్వేక్షణ్ బులిటిన్ పేరుతో ఎప్పటికప్పుడు తాజాప్రగతినివిడుదల చేస్తోంది.
రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి ≫2



## బిల్కిస్ బానో కేసు

## 11మంది క్షమాభిక్ష రద్దు

### 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, జనవరి 8:** గుజరాత్‌లో బిల్కిస్‌బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబసభ్యుల హత్య కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ ఖైదీలకు రెమిషన్ (శిక్షా కాలం తగ్గింపు) మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ 11మంది రెండు వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.
ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ భుయాన్‌లతోకూడిన ధర్మాసనం.. సోమవారం తీర్పు వెలువరించింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో ≫2

## ఉద్యోగులందరికి 'పట్టా'ల పండుగ

### మూడో విడతలో 350 ఎకరాలు పంచుతాం: టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి



సోమవారం లబ్దిదారులకు పట్టాలు పంచుతున్న చైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతోబాటు సుదీర్ఘకాలం భక్తులసేవలో తరించివిశ్రాంతి పొందిన ఉద్యోగులకు ఇంటిస్థలాలు అందజేస్తామని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూడవవిడతలో ఇంటిస్థలాలు ఇవ్వడం కోసం తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టిటిడికి ఇవ్వడంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కృషి అభినందనీయమన్నారు. ఇందుకోసం టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో 87.50కోట్ల రూపాయలు మంజూరుచేయించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించానని అన్నారు. తాను పేరు కోసం కాకుండా బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నట్లు భూమన తెలిపారు. టిటిడిలో పనిచేస్తున్న మరికొంతమంది ఉద్యోగులకు రెండవ విడత ఇంటిపట్టాల పంపిణీ కార్యక్రమం తిరుపతి మహతి ఆడిటోరియంలో పండుగ కార్యక్రమంలా చేపట్టారు. ఉద్యోగులకు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చేతుల మీదుగా ఇంటిపట్టాలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేనివిధంగా అతి తక్కువ ధరకు టిటిడి ఉద్యోగులందరికీ ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత టిటిడికే దక్కుతుందని అన్నారు. తన చేతులమీదుగా ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ జరగడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఉద్యోగులకు మంచి చేయాలనే తలంపుతో నిస్వార్థంగా చేస్తున్నామన్నారు. 17 సంవత్సరాల క్రిందట టిటిడి చైర్మన్‌గా తాను ఉన్న సమయంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కలసి ఉద్యోగుల ఇళ్లస్థలాల విషయమై చర్చించానన్నారు. తన ఒత్తిడి వల్లే ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు మంజూరుచేసినట్లు 2009లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇదే వేదికపై వెల్లడించారన్నారు. నామమాత్రపు ధరతో ఉద్యోగు ≫2

ఆ నలుగురిపై అనర్హత వేటు! 2లో



సోమవారం విజయవాడలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## అంగన్‌వాడీల ఆందోళన ఉధృతం

### విజయనగరంలో మంత్రి బొత్స ఘెరావ్

### ఎస్మా చట్టాన్ని లెక్కచేయని కార్యకర్తలు

**విజయవాడ, జనవరి8, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అంగన్‌వాడీలు తమ ఆందోళనను ఉధృతం చేసారు. వారికి ఎస్మా పరిధిలో నోటీసులు జారీ చేసి, ఈ రోజు అయిదుగంటల కల్లా విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఈ నోటీసులపై అంగన్‌వాడీలు పెద్దగా పట్టించుకోలేదు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళన శిభిరాల వద్ద, సీపీడీవో, మండల రెవెన్యూకార్యాలయాల ఎదుట ధర్నాలు, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు, ముక్కు చెవులు మూసుకుని వారు ఆందోళన కొనసాగించారు. ఎస్మా చట్టాన్ని తమపై పెట్టడాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఆక్షేపణ తెలిపారు. అంగన్‌వాడీ సేవలు అత్యవసర సేవల్లోకి తీసుకుని వచ్చిన ప్రభుత్వం ఎందుకు మా సమస్యలు పట్టించుకోలేదని వారు ప్రశ్నిస్తూ ఆందోళన శిబిరాల వద్ద వారు మాట్లాడారు. ఈ ఆందోళన నేపథ్యంలో 5గంటల తరువాత వారి ఎస్మా పరిధిలో ఎందుకు చర్యలు తీసుకోకూడదని కోరుతూ సీపీడీవోలు వారి సెల్‌ఫోన్లుకు మేసెజ్‌లు అంగన్‌వాడీలకు మేసేజ్‌లు పంపారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను కారును విజయనగరం జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిలిపివేసి, ఆయనను ఘెరావ్ చేసినట్లు సమాచారం.



సోమవారం పెనుమూరు పులిగుండులో సమావేశమైన డిప్యుటీ సిఎం వ్యతిరేక వర్గ నాయకులు

## డిప్యూటీ సిఎం నారాయణ స్వామిపై తిరుగుబాటు

### నాయకులు, కార్యకర్తల అభీష్టానికి వ్యతిరేకంగా అభ్యర్థిత్వం ఖరారు చేస్తే ఎలా!

### ఇతరులెవరికైనా అభ్యర్థిత్వం కేటాయిస్తే 60 వేల ఓట్ల మెజార్టీ ఖాయమంటున్న నేతలు

**చిత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త:** గంగాధరనెల్లూరు నియోజకవర్గ పరిధిలోని అసమ్మతి వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు డిప్యూటీ సిఎం నారాయణ స్వామిపై తిరుగుబాటు చేశారు. నియోజకవర్గంలో పార్టీని గ్రూపులు కట్టి నాశనం చేసిన డిప్యుటీ సిఎం నారాయణస్వామికి మళ్లీ అభ్యర్థిత్వం కేటాయిస్తే ఓడించడం ఖాయమని వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. డిప్యుటీ సిఎం నారాయణస్వామికి మినహా మరెవరికైనా అభ్యర్థిత్వం కేటాయిస్తే 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని అసమ్మతి నేతలు స్పష్టం చేశారు. డిప్యుటీ సిఎం నారాయణస్వామిని వ్యతిరేకిస్తున్న వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలకు పెనుమూరు మండలంలోని పులిగుండు సోమవారం వేదిక అయ్యింది. పులిగుండులో డిప్యుటీ సిఎం నారాయణస్వామి వ్యతిరేక వర్గమంత కలిసి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అసమ్మతి నేతలు మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో డిప్యుటీ సిఎం నారాయణస్వామికి అభ్యర్థిత్వం కేటాయిస్తే ఓడిపోవడం తథ్యమన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలతో గ్రూపులు కట్టి వారిని విడదీసిన ఘనత డిప్యుటీ సిఎం నారాయణస్వామిది అన్నారు.
పలుమార్లు సమస్యల పరిష్కారంకోసం తామువెళ్లి డిప్యుటీ సిఎం నారాయణ స్వామిని కలిస్తే నీరు అతని గ్రూపు కదా! నీ కెందుకు నేను పని చేసి పెట్టాలి! ఎవరికి చెప్పుకొంటావో చెప్పుకో! అని నిర్లక్ష్యంగా మాట్లాడిన సంఘటనలు కొకొల్లాలుగా వున్నాయని నాయకులు పేర్కొన్నారు. తామందరు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విధేయులుగా వున్నామని, స్థానికంగా డిప్యుటీ ≫2

## కార్పొరేటర్ పదవికి కేశినేని శ్వేత రాజీనామా

### త్వరలోనే టిడిపికి గుడ్‌బై

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) కుమార్తె, నగర పాలక సంస్థ ఎన్నికల్లో టిడిపి మేయర్ అభ్యర్థి కేశినేని శ్వేత కార్పోరేటర్ పదవికి రాజీనామ చేశారు. టిడిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆమె తన రాజీనామాను విజయవాడ నగర మేయర్ భాగ్యలక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా తన కార్పొరేటర్ సభ్యత్వం రాజీనామా లేఖను కౌన్సిల్లో పెట్టి ఆమోదించాలని మేయర్‌ను శ్వేత కోరారు. ఈ సందర్భంగా కేశినేని శ్వేత మీడియాతో మాట్లాడుతూ విజయవాడ పదకొండవ డివిజన్ కార్పొరేటర్‌గా నేను రాజీనామా చేశానన్నారు. రాజీనామా ఆమోదం పొందాక ≫2



పారిశుద్యకార్మికులు సోమవారం ఎన్టీఆర్ జిల్లాలో ఆందోళన చేస్తున్న దృశ్యం

## ఆగని పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

### డిమాండ్లు పరిష్కరించేదాకా ఆందోళన కొనసాగిస్తామని వెల్లడి

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వారు విధులను బహిష్కరించి మున్సిపాల్ కార్యాలయాలు, నగర పాలక సంస్థల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నారు. తమ ఆందోళనలో భాగంగా సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌ను మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్‌ను ముట్టడించే ప్రయత్నం చేసారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైనడిమాండ్లను పరిష్క ≫2

09-01Pg3exHMNWJQEVRS:Layout 1 09/01/24 11:49 PM Page 1





## గ్రామంలోని అపరిష్కృత సమస్యలపై కమిషన్ చైర్మన్‌కు మొర

**తిరుపతి,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా డక్కిలిమండలం పాతనాతలపాడు గ్రామంలోని నక్కలకులస్థులు అపరిష్కృతంగా ఉన్న ఇంటిస్థలాలు, ప్రభుత్వంకేటాయించిన భూములకు పట్టాల విషయంపై రాష్ట్ర షెడ్యూల్డ్‌తెగల కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుకు మొరపెట్టారు. తమ సమస్యలు గతంనుండి అలాగే ఉన్నాయని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం షెడ్యూల్డ్‌తెగల కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు డక్కిలి మండలం పాతనాతలపాడు గ్రామంలో పలువురు శికారీలు కలసి తమ సమస్యలను విన్నవించారు. 1984వ సంవత్సరం నుండి భూమిలో సాగుచేసుకుంటున్నామని, పట్టా ఇవ్వలేదని, 70యేళ్ల వృద్ధురాలు విన్నవించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను గ్రామస్థులు దుశ్శాలువతో సన్మానించారు.

# చంద్రబాబు 'రా..కదలిరా'కు ప్రజలు జేజేలు

### ఓర్వలేకనే సిఎం, మంత్రులు పిచ్చిప్రేలాపనలు

### 'మాటతప్పకపోవటం..' అంటే రైతుల ఆత్మహత్యల్లో ఎపిని దేశంలోనే తొలిస్థానంలో నిలపడమేనా?

### 'జయహో బిసి'లో భాగంగా త్వరలో టిడిపి 962 మండల స్థాయి సమావేశాలు

### మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర



**అమరావతి, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రా..కదలిరా' కార్యక్రమం ద్వారా టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు రాష్ట్రంలోని ప్రజలతో మమేకం అవుతున్నారని, టిడిపి చేపట్టిన బహిరంగ సభలకు ప్రజలకు భారీస్థాయిలో తరలివచ్చి, ఈ అరాచక ప్రభుత్వం దుర్మార్గ పాలనను ఇకపై సహించేది లేదని గొంతెత్తుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.. సోమవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కులమతాలకు అతీతంగా పిల్లలనుంచి వృద్ధుల వరకు 'రా..కదలిరా' సభలకు హాజరవుతున్న తీరుచూస్తే తమ బిడ్డల భవిష్యత్ కోసం ప్రజలు ఎంతగా తపన పడుతున్నారో అర్థమవుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ బహిరగసభలకు అశేషంగా తరలివస్తున్న ప్రజల్ని చూసి వైకాపా నేతలు, మంత్రులు పిచ్చిప్రేలాపనలు పేలుతున్నారని అన్నారు. ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అన్ని వర్గాల వారిని తీవ్రంగా వంచించాడని అన్నారు. రైతులు ఈ ప్రభుత్వాన్ని, సిఎంను నమ్మి మునిగిపోయారని అన్నారు. నష్టపోయిన రైతులకు పైసా పరిహారం ఇవ్వలేని ఈ ప్రభుత్వం కనీసం వారిని పరామర్శించి ధైర్యం చెప్పేందుకు కూడ ముందుకు రాకపోవటం విచారకరమని అన్నారు.. తమది రైతు ప్రభుత్వమంటూ, రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి దేశంలోనే అగ్రస్థానంలోన నిలిపారన్నారు. రాష్ట్రంలోని యువతను జగన్‌రెడ్డి దారుణంగా వంచించారని, ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి తన అవినీతి పత్రిక క్యాలెండర్లు విడుదల చేసుకున్నా రన్నారు. సంక్షేమం ముసుగులో దోపిడీచేస్తూ జగన్‌రెడ్డి మోసకారీ సంక్షేమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ఒకచేత్తో రూ.10 ఇస్తూ మరో చేత్తో వారి నుంచి రూ.100 లాక్కుంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి తన 4 ఏళ్ల 9 నెలల పాలనలోరాష్ట్రం కోసం, ప్రజల కోసం ఒక్క నిర్మాణం చేసింది లేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో కట్టిన భవనాలు, ప్రజల ఇళ్లకు కూడ తన పార్టీ రంగులేసుకున్నారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేర్లుమార్చేరే తప్ప ,ఎక్కడా ఒక్క ప్రాజెక్టు పూర్తిచేసి, ఒక్క ఎకరాకు నీరిచ్చింది లేదన్నారు. సర్వేరాళ్లపై, రైతులకు అందించే పట్టాదారు పాసుపుస్తకాలపై, ఆఖరికి బాత్రూమ్ తలుపులు, గోడలపై కూడ తన బొమ్మలు ముద్రించుకుంటూ ప్రచార పిచ్చిలో తనకెవరూ సాటిరారని జగన్‌రెడ్డి నిరూపించుకున్నారని అన్నారు.

**చంద్రబాబు ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు**

**ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయి**

చంద్ర బాబుప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయని కొల్లు రవీంద్ర అన్నారు. ప్రతినెలా 18 ఏళ్ల నిండిన ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఆర్థికసాయం, 'తల్లికి వందన' పథకం కింది చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, ప్రతికుటుంబానికి ఏడాదికి 3 వంటగ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు, ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థికసాయం, ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి , బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం, రాబోయే అయిదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పన వంటి చంద్రబాబు ప్రకటించిన గొప్ప పథకాలతో ప్రజాభిమానం టిడిపివైపు కొట్టొచ్చినట్టు కన్పిస్తోందన్నారు.కాగా 'జయహో బిసి' కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో 962 సమావేశాలు నిర్వహించబోతున్నామని కొల్లు రవీంద్ర వివరించారు.

# తిరుమల సమాచారం



## 16న తిరుమలలో పార్వేట ఉత్సవం

### 15న సంక్రాంతి వేడుకలు, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసం చివరన ఈనెల 15వతేదీ సంక్రాంతి పర్వదినం, 16వతేదీ కనుమపండుగరోజు పార్వేట ఉత్సవం జరుగుతుంది. అదేరోజు గోదాకల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమలేశుని ఆలయంలో 16వతేదీ మంగళవారం మధ్యాహ్నం ఉభయ దేవేరులతో కలసి మలయప్పస్వామి, శ్రీకృష్ణ స్వామి ఆలయం నుండి మంగళవాయిద్యాలు, ఛత్రచామరల నడుమ పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం చేరుకుంటారు. అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారు వేటాడిన రీతిలో బాణాలు విసిరి వన్యమృగాలను వేటాడుతారు. అక్కడ నుండి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుంటారు.

కాగా 16వతేదీ గోదాదేవి కల్యాణం వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమా లతో ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మా రాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలోనూ 15వతేదీ సంక్రాంతి పర్వదినం సందర్భంగా భోగితేరు నిర్వహిస్తారు.

# నడకదారి భక్తుల రక్షణకు పటిష్ట ప్రణాళికలు

### ఏరియల్‌వాక్‌వే, అండర్‌పాస్, ఓవర్‌పాస్‌లు ఏర్పాటుకు కార్యాచరణ: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుపతి అలిపిరి కాలినడక మార్గంలో తిరుమలకు వచ్చే భక్తుల రక్షణకు పటిష్టప్రణాళికలు రూపొందించామని, త్వరలోనే అనుమతులు వస్తే తగిన చర్యలు తీసుకోనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. వన్యప్రాణిసంరక్షణ చట్టం ప్రకారం తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై కూడా ఆలోచన చేస్తున్నామన్నారు. భారతప్రభుత్వ వన్యప్రాణిసంరక్షణ కేంద్రం(డెహ్రాడూన్)కు లేఖరాసి, ఏరియల్‌వాక్‌వే, అండర్‌పాస్, ఓవర్‌పాస్‌లు ఏర్పాటుకు ఆకృతులు



అందించాలని కోరనున్నట్లు చెప్పారు. కాలినడక మార్గ భక్తుల రక్షణలో భాగంగా వన్యప్రాణుల నుండి భక్తులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించేందుకు టిటిడి, ప్రభుత్వ అటవీశాఖ అధికారులతో ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిసిఎఫ్ నాగేశ్వరరావు, సిఇ నాగేశ్వరరావు, ఎప్ఎసిఎఒ బాలాజీ, జూపార్కుక్యూరేటర్ శెల్వం, డిఎఫ్‌ఒ శ్రీనివాస్, డిఎఫ్ఒ సతీష్ తదితరులతో ఆయన సమావేశమై పలు అంశాలపై సమీక్షించారు. టిటిడి అందించిన 3.75కోట్ల రూపాయలతో వన్యప్రాణుల పర్యవేక్షణకు కాలవసిన కెమెరాట్రాప్‌లు, మానిటరింగ్ సెల్, వ్యూలైన్ల ఏర్పాటు, అవుట్‌పోస్టుల నిర్వహణకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కాలినడకమార్గంలో ఏడవమైలు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు నడకదారికి ఇరువైపులా లైటింగ్ సౌకర్యంకల్పించాలని, మానిటరింగ్ కోసం భవనాన్ని సమకూర్చాలని సిఇని కోరారు. తిరుమల నడకమార్గాల్లో ఏరోజుకారోజు వ్యర్థాలను తొలగించాలని, తద్వారా అడవి జంతువులు రాకుండా చేయాలని ఆరోగ్యశాఖాధికారిణి ఆదేశించారు. నడకదారి మార్గంలో భక్తుల రక్షణకు తీసుకోవాల్సిన స్వల్పకాలిక,దీర్ఘకాలిక చర్యలను నివేదికలో పొందుపరిచారని తెలిపారు.



## దేవదేవుడి సేవలో రాఘవేంద్రరావు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వ రస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహాద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఏప్రిల్ నెల సేవాటిక్కెట్లు అందుబాటులోకి

### 18న ఎలక్ట్రానిక్ డిప్‌లో, 21న ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఏప్రిల్‌నెల ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 18వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు.

## ప్రభుత్వం దృష్టికి సిపిడబ్ల్యు స్కీం వర్కర్ల సమస్యలు తీసుకెళ్తా: చంద్రశేఖర్‌రెడ్డి

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :** గ్రామీణ రక్షిత సమగ్ర పథకాలలో వివిధ స్కీంలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చే ప్రక్రియపై ప్రభుత్వ పెద్దల దృష్టికి తీస్కెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామీణ రక్షిత పథకాల ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాల్లోని కాంప్రహెన్సివ్ ప్రొటక్ట్ వాటర్ సోర్స్ స్కీముల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల రాష్ట్ర సమావేశాన్ని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యూనియన్ గౌరవాధ్యక్షులు



ప్రసంగిస్తున్న ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి

వినుకొండ రాజారావు అధ్యక్షతన నిర్వహించగా మరో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి, గోసిపాతల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల మంది ఉద్యోగులకు భరోసా కల్పించి చిన్నస్థాయి ఉద్యోగులను ఆదుకున్నటువంటి సిఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ సమగ్ర నీటి సరఫరా విభాగాల్లో వివిధ క్యాడర్లు, ఎలక్రిషన్, లైన్‌మెన్, ఫిట్టర్లు, అటెండర్లు, తదితరులు 20 ఏళ్ళుగా విధులు నిర్వహించే వారిని కాంట్రాక్టు వ్యవస్థ నుండి ఆప్కాస్‌లో చేర్చడానికి ప్రయత్నిస్తామన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వినుకొండ రాజారావు, రాష్ట్ర అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, గోపాల్, మల్లికార్జున్ కృష్ణ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కాంట్రాక్టర్ల వ్యవస్థనుండి భరోసా కల్పించాలని ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అన్నిజిల్లాల కార్మికులు పాల్గొన్నారు.

# మేం పార్టీకి విధేయులం

### రాజకీయంగా జగనన్నతోనే నడుస్తా

### ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది

### ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, జనవరి 8 ప్రభాతవార్త:** తాము వైఎస్ఆర్‌సిపికి విధేయులమని ప్రాణం పోతున్నా సరే రాజకీయంగా వైఎస్ జగన్‌తోనే నడుస్తామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యేపత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఆదివారంరాత్రి తాను ఫేస్ బుక్‌లోలైవ్‌లో నేను మాట్లాడిందేమిటి, ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది ఏమిటని అని కావాలంటే నా లైవ్ వీడియో మరోసారి చూడాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను నీటి పంపిణీ గురించి జిల్లా స్థాయిలో అధికారులను ఉద్దేశించి మాట్లాడినట్లు అందరూ ఒకే పార్టీకి చెందిన వారం అయినప్పటికీ ఎవరికీ వారు నియోజకవర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తారని అన్నారు. ఈ క్రమంలోనే పక్క నియో



జకవర్గాల్లోని వారితోనే పోరాటం చేయాల్సి వస్తోందని వివరించారు. ఇలాంటి పోరాటాలు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జరిగింది ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోండి ఎమ్మెల్యే టికెట్ గురించి ప్రశ్నలు అడిగినప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి అప్పజెప్పిన బాధ్యతను మేము చేశాం. ఆయన స్ఫూర్తితోనే నియోజకవర్గ ప్రజలకు మా చేతనైంది చేశాం అని సమాధానం ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు లేకపోతే 40 ఏళ్లుగా పరిష్కారం కాని శింగనమల చెరువు లోకలైజేషన్ సాధ్యమయ్యేదా, మిగులు జలాలను మానియోజకవర్గం చెరువులకు కేటాయించుకోవడం అయ్యే పనేనా, సీఎం రిలీఫ్ ఫండ్ మొదలుకుని ఎన్నో రకాల మా నియోజకవర్గ ప్రజలను ఉదారంగా ఆయన ఆదుకున్నారు. ఇవన్నీ మర్చిపోతామని ఎలా అనుకున్నారు. అనవసరంగా ఎక్కడికక్కడ నా మాటలను వక్రీకరించి పద్మావతి పార్టీకి గుడ్‌బాయ్ చెబుతోందని, ఎదురు తిరిగిందని బురదజల్లే ప్రయత్నం చేస్తోందని దుష్ప్రచారం చేస్తున్నారు. అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికీ, నేను నా భర్త ఆలూరు సాంబశివారెడ్డి జగనన్నకు విధేయులం. రాజకీయంగా ఓనామాలు తిరగని మమ్మల్ని జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు ఈ స్థాయికి తీసుకొచ్చారు. మాది రాజకీయ కుటుంబం కాదు, అనవసర రాజకీయాలు చేయడం మా చేత కాదని, మాకు చేతనైందల్లా ఒక్కటే అది జగన్ అడుగు జాడల్లో నడవడమే అని ఆమె గంటాపదంగా చెప్పారు.

# తండోపతండాలుగా భక్త జనం, నిబంధనలు ప్రశ్నార్థకం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహలాడుతారు.కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు,పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగు పయనమవుతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. దేవాదాయ శాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించా రు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికా రుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకు బడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2244 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1030, రూ.1500ల టిక్కెట్లుతో 210 మంది., రూ.2500ల టిక్కెట్లు 211, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 47 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 72 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 18. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిటకిట లాడింది.



## ఆధునీకరించిన వెబ్‌సైట్‌లో టిటిడి ఆలయాల సమాచారం

### ఇకపై టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్‌లోనే సమగ్ర వివరాలు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంతోబాటు టిటిడికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాల సమగ్రసమాచారం భక్తులకు సులభంగా తెలిసేలా టిటిడి ఆధునీకరించిన వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. 'టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి. ఇన్' పేరుతో రూపొందించిన ఈ నూతన వెబ్‌సైట్‌ను సోమవారం టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, న్యాయాధికారి జస్టిస్ వీర్రాజు, పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, ఐటి జిఎం సందీప్‌రెడ్డితో కలసి తిరుపతి మహతి ఆడిటోరియంలో ఆవిష్కరించారు. తిరుపతితోబాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న టిటిడి ఆలయాలు, అనుబంధ ఆలయాలకు విస్తృత ప్రాచుర్యం కల్పించే దిశగా అన్ని వివరాలతో వెబ్‌సైట్‌ను ఆధునీకరించడం జరిగింది. టిటిడిలో 60కిపైగా ఉన్న స్థానిక ఆలయాలు, అనుబంధ ఆలయాలకు సంబంధించిన స్థలపురాణం, ఆర్జితసేవలు, దర్శన వేళలు, రవాణా సౌకర్యం వివరాలు, ఇతర వివరాలకు పొందుపరిచారు. ఆలయాల విశిష్టతపై ఫోటోలు, వీడియోలను అందుబాటులో ఉంచారు. జియో సంస్థ సహకారంతో టిటిడి ఐటి విభాగం ఈ వెబ్‌సైట్‌ను ఆధునీకరించింది.

## అల్పపీడనంతో తిరుమలలో మోస్తరు వర్షం

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో సోమవారం ఉదయం నుండి తిరుమలలో మోస్తరం వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీయడంతో సోమవారం తెల్లవారుజాము నుండి చిరుజల్లులతో మొదలైన వర్షం ఉదయం గంటపాటు మోస్తరుగా కురిసింది. మధ్యాహ్నం కొద్దిసేపు తెరపిచ్చినా మళ్లీ సాయంత్రం వాన చిరుజల్లులతో మొదలైంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

# నేరాన్వేషణలో పోలీసు శాఖకు ఫోరెన్సిక్ కీలకం

### ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్

### ఆదిత్యలో పారంభమైన జాతీయ స్థాయి సదస్సు

**గండేపల్లి , జనవరి 8,ప్రభాతవార్త:** నేర అన్వేషణలో ఫోరెన్సిక్‌శాఖ పోలీసు శాఖకు చాలా కీలకమైనదని ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్ తెలిపారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఫోరెన్సిక్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ వివిధ నూతన అన్వేషణ పద్ధతులు వాటి అధ్యయనం అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సమావేశాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆదిత్య అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ ఎం.నాగిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు మొదలు పెట్టారు. ముఖ్య అతిథి ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్‌కుమార్ ఈ సదస్సుని ఉద్దేశించి మాట్లాడుతూ నేర అన్వేషణలో ఫోరెన్సిక్ శాఖ, పోలీస్ శాఖకు చాలా కీలకమైనదని అటువంటి ఫోరెన్సిక్ సైన్స్ కోర్స్‌ను ప్రాథమిక విద్య నుండి డిగ్రీ వరకు మన ఆంధ్ర రాష్ట్రంలో ఆదిత్య విద్యా సంస్థలలో ఉండటం చాలా గర్వ కారణమని ప్రస్తుత సమాజంలో నేరాలు, ఆన్లైన్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర అన్వేషణ ఏ విధంగా చేధించాలి అనే అంశాలను వివరించారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ డాక్టర్ జైశంకర్, ఫౌండర్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జస్టిస్ , పోలీస్ సైన్సెస్ బెంగళూరు డాక్టర్ రాజేష్ కుమార్, ఫోరెన్సిక్



శాఖ అధిపతి, గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, ఔరంగాబాద్ డాక్టర్ రంజిత్ సింగ్, డైరెక్టర్, షెర్లాక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, న్యూఢిల్లీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సైంటిస్ట్ గ్రూప్ హెడ్ సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్‌ప్రింటింగ్ డియాగ్నోస్టిక్స్ (సిడిఎఫ్‌డి) హైదరాబాద్ పాల్గొని జాతీయ సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విలాస్ అనీల్ చవాన్, జగ్గంపేట సిఐ లక్ష్మణ రావు, గండేపల్లి ఎస్సై నౌడు రామకృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

9-1Pg4 :Layout 1 09/01/24 10:30 PM Page 1



వార్త

శాంతంగా, నిబ్బరంగా ఉండగలగడమే నిజమైన శక్తికి నిదర్శనం.

- స్వామి వివేకానంద

# పెద్దలపాలవుతున్న పేదల బియ్యం!

దారిద్ర్య రేఖకు దిగువన వుండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్రాశయంతో ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదల కంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోనని అనిపిస్తున్నది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్క దారి పడుతున్నాయి. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓట్లను ఆకర్షించేందుకు రాజకీయ నేతలు ప్రయత్నించడం రోజురోజుకు పెరిగిపోతున్నది. అసలు వాస్తవానికి ఎంత మంది పేదలున్నారో అంతు పట్టకుండా పోతున్నది. ఈ పార్టీ ఆ పార్టీ అని తేడా లేకుండా అధికారంలో వున్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డులను పంపిణీ చేసి మొత్తం పౌర సరఫరా వ్యవస్థనే అస్తవ్యస్థం చేస్తున్నారు. ఒక పక్క పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వారిని దారిద్ర్య రేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్న అంకెలతో సహా వివరిస్తున్నా పెరుగుతున్నా తెల్ల కార్డుల సంఖ్య చూస్తే ఆ నిధులు ఏమైపోతున్నాయనే ఆందోళన కలగక తప్పదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా పెరుగుతున్న తెల్లకార్డుల సంఖ్య చూస్తే పేదరికం ఏ స్థాయిలో రికార్డుల్లో పెరుగుతున్నదో బోధపడుతుంది. తెలంగాణ వరకు పరిశీలించిన ఎంతో ముందు చూపుతో పెద్దలు ఏర్పాటు చేసిన పౌర సరఫరాల విభాగం 1946 నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పని చేస్తుండేది. 1952లో పౌర సరఫరాల శాఖ ఏర్పాటైనా 1958 జులై 1న ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖగా ఆవిర్భవించింది. ఈ శాఖ మొదట్లో రెవెన్యూ బోర్డు అధీనంలో ఉండేది. రెవెన్యూ బోర్డు రద్దు కావడంతో పౌర సరఫరాల శాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆదిలో ఈ శాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా వున్నా క్రమేపీ విస్తరించి కనీస మద్దతు ధర కింద ఆహార ధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యం పథకాల పంపిణీ, ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈ శాఖ ప్రాముఖ్యత పెరిగింది. ముఖ్యంగా 2 రూపాయల కిలో బియం ప్రవేశపెట్టిన తరువాత ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. 1982-83లో కేవలం నాలుగు కోట్ల రూపాయల సబ్సిడీతో ప్రారంభమైన ఈ కంపెనీ వ్యవస్థ నేడు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీకి చేరుకున్నది. పార్టీలు మారినప్పుడు, ముఖ్యమంత్రి మారినప్పుడు కూడా ఇష్టానుసారంగా విధానాలు మారుస్తున్నారు. కార్డుల పంపిణీ వ్యవహారం గందరగోళంగానే ఉంది. రాష్ట్రంలో లక్షలాది బోగస్ కార్డులు వున్నాయని, మరెన్నో కార్డులు అనర్హుల వద్ద, డీలర్ల వద్ద కూడా వున్నాయని ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసినా కోట్లాది రూపాయల ప్రజాధనం దళారుల పాలవుతున్నా పట్టించుకునే సాహసం చేయలేకపోతున్నారు. కళ్లముందే జరుగుతున్న ఈ దోపిడీకి నిస్సహాయ సాక్షులుగా నేతలు ఉంటున్నారు. అందులో కొందరు రాజకీయ నాయకులు, మరికొందరు వారి అనుచరులు భాగస్వాములు కావడమే కారణమనేది అందరికీ తెలుసు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. గతంలో ఒకటి, రెండుసార్లు స్పష్టమైన ఫిర్యాదులు వచ్చినపుడు ఆనాటి ప్రభుత్వాలు బోగస్ కార్డుల ఏరివేతకు నడుం కట్టినా రాజకీయ ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆలోచనతో ముందుకు అడుగు వేయలేకపోయారు. ఫలితంగా కోట్లాది రూపాయలు విలువైన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. దీనికితోడు ఇటీవల నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పడుతున్న రేషన్ బియ్యంపై దృష్టి సారించింది. ప్రతి నెలా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు పంపిణీ అవుతున్న లక్షా ఎనభై వేల మెట్రిక్ టన్నుల బియ్యంలో అధిక శాతం బియ్యం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వానికి స్పష్టమైన సమాచారం అందింది. అయితే దీనిని అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు చేపడతామని సంబంధిత మంత్రి ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో కోటికి పైగా కుటుంబాలుంటే తొంభై లక్షల పధ్నాలుగు వేల ఆహార భద్రతా కార్డులతో రెండు కోట్ల ఎనభై మూడుమంది లబ్ధిదారులున్నారు. ఈ బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా మూడు వేల అయిదు వందల ఎనభై కోట్ల రాయితీ ఇస్తున్నది. కిలో దాదాపు ముప్పై తొమ్మిది రూపాయలు వెచ్చించి కార్డుదారులకు అందిస్తున్నది. అయితే ఆ బియ్యం ముతక బియ్యం కావడంతో చాలామంది వెంటనే అయిదు, పది రూపాయలు కిలో చొప్పున అమ్ముకుంటున్నారు. ఇది మళ్లీ కొందరు దళారులకు చేరి రీసైక్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికే అమ్ముతున్నారు. ఈ వ్యవహారం ఏనాటి నుంచో జరుగుతున్నా ఫుల్‌స్టాప్ పెట్టించలేకపోతున్నారు. ఇటీవల పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఓ ఐపిఎస్ ఆఫీసర్‌ను నియమించడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశ పడుతున్నారు. అయితే దళారులకు రాజకీయ అండదండ వుండడంతో ఎంతవరకు నియంత్రించగలరో అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. నిజమైన అర్హులైన పేదలకు నిర్దిష్టమైన అర్హతలు నిర్ణయించి, వారందరికీ తెల్లకార్డులు ఇవ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. కానీ నిరుపేదల పేర్ల మీద పెద్దలు, దళారులు భోంచేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అనుమతించడకూడదు. ఒకపక్క వేలాది కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకుంటూ మరోపక్క ఇంత పెద్ద ఎత్తున దుర్వినియోగం అనుమతించడం ఎంతవరకు సమంజసమో బాధ్యత కలిగిన నేతలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

# రైతు శోకం జాతికి శాపం!

**అన్నదాతకు సరైనగిట్టుబాటు కల్పించనంతవరకు దేశ ఆహారభద్రత గాలిలోన దీపమే. అన్నం తినేముందు అవి పండించే రైతన్నను మొక్కుకోవాలి. అలాగే ఓ కవి మాటల్లో అన్నం తింటుంటే ఎక్కి ళ్లు వచ్చాయి కారణం అమ్మ నీళ్లు ఇవ్వనందుకు కాదు! ఎక్కడో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టుందనే కవి ఆవేదన నేటి భారత రైతాంగ దుస్థితికి అద్దం పడుతుంది. పాలకులు, టెక్నాలజీ,రియల్ ఎస్టేట్ పెనవేసుకొని నింగి, నేల తేడాలేకుండా వ్యాపారం చేస్తున్నారు. కానీ రైతు ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. భారత దేశంలో ఎంత డిజిటల్ అయినా తినే అన్నంమాత్రం డౌన్లోడ్‌చేసు కోలేదన్న వాస్తవాన్ని గ్రహించండి. రైతుశోకం జాతికి శాపం అన్న స్పృహతో రైతాంగం కన్నీళ్లను తుడవాలి,కష్టాలను తీర్చాలి.**

మేకిరి దామోదర్

భారత జాతికి పట్టెడు అన్నం పెట్టి ఆకలి మంటలు చాల్లార్చే కిసాన్‌లకు, సరిహద్దుల్లోశత్రువు దాడుల నుంచి దేశాన్ని రక్షించే జవాన్లకు ఏకవాక్యంలో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై కొట్టారు. రైతు అంటే జాతి ఆహార భద్రత కోసం రేయింబవళ్లు కంటికి రెప్పలా కాచుకునే జవాన్.త అలా దేశంలో కర్షక వీరుల ప్రాముఖ్యత ఎంతటిదో ఏనాడో ఘనంగా చాటారు. దేశానికి వెన్నముక, అన్నదాత అనే పాలకుల పల్లకి మోతలే కానీ ఆరుగాలం స్వేదం చింది పంట పండించినా.. చేతికందే దాకా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, మార్కెట్ దోపిడీలు, దళారుల మోసాలు, పంటపొలాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్ల విజృంభణలతో రైతన్నలపై ముప్పేట దాడులు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వాల విధానాల పరమైన వైఫల్యాలను, ఎన్నోకష్టాలను అన్నదాతలు అనుభవిస్తూ అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారు.వాస్తవంగా వ్యవసాయ రంగానికి సముచితమైన ప్రాధాన్యం, పంటకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో వ్యవసాయం చేసేవారు నానాటికి తగ్గిపోతున్నారు.వ్యవసాయం లేనిదే మనుగడలేదన్న సోయి, సేద్యం చేసిపంటలు పండించే వారు లేకపోతే చక్రంతిప్పి దేశాన్ని పాలించే వారికి, పాలితులకు తిండి దొరకదు అన్న భావన ప్రస్తుత, భవిష్యత్ తరాలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. రైతు పచ్చగా ఉంటేనే దేశానికి సౌభాగ్యం అనే వాస్తవం నేటికీ విధాన నిర్ణేతల్లో కొరవడం దురదృష్టకరం. సరళీకృత ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలలో వ్యవసాయ రంగంలో సుమారు మూడున్నర లక్షల రైతుల హత్యలు చోటు చేసుకున్నాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ప్రణాళికల లేమి,సేద్య ఉత్పత్తుల్లో పతనానికి దారి తీస్తున్న పరిస్థితులు ఏమిటి? ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎండమావైన ఉదంతాలలో రుణాల్లో చిక్కుకున్న రైతులు మరో దారి లేక అర్ధాంతరంగా జీవితాలు చాలిస్తున్నారు. వ్యవసాయంలో స్థానిక అనుకూలతలు, ఎగుమతి అవకాశాల ప్రాతిపదికన ఏ ప్రాంతంలో ఎంత విస్తీర్ణంలో ఏమేమి పంటలు సాగు చేపట్టగల వీలుందో! రైతాంగానికి సరైన మార్గనిర్దేశం చేసే పకడ్బందీ వ్యవస్థలు నేటికీ లేవు. పాలకులు ఎన్నికల వేళ రుణమాఫీ, రైతు బంధు, పనిముట్లు, పంటల మార్పిడి లాంటి ఉత్తుత్తి వాగ్దానాలు తప్ప రైతులకు నికరంగా ఆదాయం పెంచేలా భరోసా లేదు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు చట్టాలు వెనక్కి తీసుకున్న సందర్భంలో రైతు పంటలకు కనీస మద్దతు ధర వ్యవస్థ బలోపేతానికి 29మంది సభ్యుల ప్రత్యేక కమిటీ కొలువ దీరిన తర్వాత కూడా మన దేశంలో పంటలకు మద్దతు ధరల తీరు తెన్నులు మారనే లేదు. వాస్తవిక వ్యయాలన్నింటిని పరిగణలోకి తీసుకోకుండా అరకొర మద్దతును ప్రకటిస్తూ, రైతాంగాన్ని యాచకులుగా భావిస్తూ పాలకులు క్రూర పరిహాసమాడడం భావ్యమా! వ్యవసాయ ప్రధాన దేశమైన భారత్ లో పంటలకు మద్దతు ధరల ఖరారులోని అశాస్త్రీయ విధానాలను ప్రక్షాళన చేయాలన్న ఎన్నోకమిటీలు ఏనాడో చెప్పాయి.అంతేకాదు ఇప్పుడిస్తున్న మద్దతు ధరను నిర్ధారించే పద్ధతిని తీవ్రంగా తప్పు పట్టినాయి. వ్యవసాయ రంగంలోని డాక్టర్ స్వామినాథన్ సిఫార సుల్లో ప్రధానంగా ..రైతాంగ వాస్తవిక వ్యవసాయానికి అదనంగా



50 శాతం జోడించి గిట్టుబాటు ధరను ప్రతి రైతు వర్తింప జేయాలన్న సిఫారసులను ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనికి తోడు విపణి శక్తుల మాయాజాలానికి రైతుల ప్రయోజనాలసంగతి కాదు కదా! వారి కుటుంబాలకు భరోసా లేకపోవడంతో జీవనం గడపలేక రోడ్డున పడుతున్నారు. నానాటికి రుణభారం పెరిగిపోతుంది. ఎవరినీ మోసం చేయలేని అన్నదాతలు ఆత్మాభిమానం మెండుగా ఉండడంతో కలత చెంది ఆత్మహత్యల పాలవుతున్నారు. జాతీన నేరరికార్డుల బ్యూరోరైతాంగ ఆత్మహత్యల వివరాలను ఈ మధ్య విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత తొమ్మిదేళ్లగా రోజుకు సగటున సుమారు 30 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపింది. మాటలకు, చేతలకు పోలికలేని ఘనమైన పాలకుల విధానాలే ఇందుకు నిదర్శనం. రైతులఉసురు తీస్తున్న ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న రుణభారం, వ్యవసాయం పథకాలకు తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులకు తోడు ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతున్నాయి.కీలక పరిశ్రమల ప్రైవేటీకరణ, విదేశీ వాణిజ్యాన్ని అనుమతించడం, ప్రభుత్వ సబ్సిడీలు తగ్గడం ఇలా ఇవన్నీ రైతులకు ఇబ్బందులను మరింత పెంచాయి. ప్రభుత్వం నుంచి ఉన్నకష్టాలు చాలవన్నట్టు ఖరీదైన విత్తనాలు ఎరువులు, క్రిమిసంహారక మందులు, రైతులకు ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులు, ఇటు మార్కెట్‌లోచోటు చేసుకున్న పరిస్థితులను ఎదుర్కోలేక సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల వేళ అన్నదాతపై అంతులేని ప్రేమను కురిపించింది. కానీ ఆ మాటలన్నీ నీటి మూటలేనని ఇప్పుడిప్పుడే తెలుస్తుంది. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. రైతుసంక్షేమానికి కేటాయింపుల సంగతి చెప్పనక్కర్లేదు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కేటాయింపులు గత సంవత్సరం ఎటా 33% తగ్గిపోయి, మొత్తం జీడీపీలో ఈ కేటాయింపులు కేవలం 0.198శాతం మాత్రమే అటు వ్యవసాయ కార్మికులు ఇటు రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఎన్‌సీఆర్‌బీ నివేదిక ద్వారా వెల్లడైంది. ఈ నివేదికను మీడియా ఎంత మాత్రం పట్టించుకోలేదు. అంతేకాదు ఈ రైతు ఆత్మహత్యలపై వార్తా చానళ్లలో చర్చలు కూడా జరపలేదు. ఈ భావోద్వేగాల మరణాలపై ప్రభుత్వాలు నిలదీసి, ప్రజలవైపు నిలవాల్సిన మీడియా తప్పించుకోవడం దురదృష్టంగా భావించాల్సి వస్తుంది. ఎన్నికల్లో ఓట్లు దండుకునే హామీలు, ఆచరణను విఫలమవుతున్న పథకాలు, అరకొర కేటాయింపులు ఇవన్నీ దేశంలో అన్నదాతలను ఆర్థిక సుడిగుండంలోకి, రుణభారంలోకి నెట్టివేశాయి. ఇలా ఓ పద్ధతి ప్రకారం వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లనే అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.భారత దేశంలో గత ఏడాది స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా అభివృద్ధిగొప్పలు చెప్పుకున్నప్పటికీ ,రైతాంగం స్థితిగతులు మారకపోయే దీనికి పాలకులు బాధ్యులు కాదా! ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి రైంతాంగాన్ని ఆత్యహత్యల బారినుండి కాపాడాలంటే ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. సమీపకు..ఏ మూలకారణాన్ని అన్వేషించి దానిని పరిష్కరించడానికి బదులు, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం వంటి పైపైపూతల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.ఇలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలతో జాతి ఆహార భద్రతకే పెను ముప్పు పరిణమిస్తుంది. ప్రభుత్వా లోపభూయిష్ట విధానాలు, ప్రణాళికలు రైతాంగాన్ని, ప్రజానీకాన్ని,దేశ ఆర్థికాన్ని సుడి గుండంలోకి నెట్టివేస్తుంది. ప్రపంచంలోనే అధిక జనాభా ఎదిగిన భారతావని ఆకలి తర్చేదిఎవరు? అన్నదాతకు సరైనగిట్టుబాటు కల్పించనంతవరకు దేశ ఆహారభద్రత గాలిలోన దీపమే. అన్నం తినేముందు అవి పండించే రైతన్నను మొక్కుకోవాలి. అలాగే ఓ కవి మాటల్లో అన్నం తింటుంటే ఎక్కిళ్లు వచ్చాయి కారణం అమ్మ నీళ్లు ఇవ్వనందుకు కాదు! ఎక్కడో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టుందనే కవి ఆవేదన నేటి భారత రైతాంగ దుస్థితికి అద్దం పడుతుంది. పాలకులు, టెక్నాలజీ,రియల్ ఎస్టేట్ పెనవేసుకొని నింగి, నేల తేడాలేకుండా వ్యాపారం చేస్తున్నారు. కానీ రైతు ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. భారత దేశంలో ఎంత డిజిటల్ అయినా తినే అన్నంమాత్రం డౌన్లోడ్‌చేసు కోలేదన్న వాస్తవాన్ని గ్రహించండి. రైతుశోకం జాతికి శాపం అన్న స్పృహతో రైతాంగం కన్నీళ్లను తుడవాలి,కష్టాలను తీర్చాలి. ♦

# ప్రజాస్వామిక విలువలకు చేటుతెచ్చిన పెగాసస్ నిఘా!

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఇజ్రాయెల్ దేశానికి చెందిన 'పెగాసస్' నిఘా సాఫ్ట్‌వేర్‌తో కేంద్ర ప్రభుత్వం హ్యాకింగ్‌కు పాల్పడిందన్న ఆరోపణలకు తాజాగా బలం చేకూరింది. ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లతో దేశంలోని ప్రముఖుల ఐఫోన్లను లక్ష్యంగా చేసుకున్నారంటూ 'యాపిల్' సంస్థ నుంచి ముందస్తు అప్రమత్తతో కూడిన హెచ్చరిక సందేశాలు అక్టోబర్‌లో వచ్చిన విషయం ప్రజలందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరు భారతీయ జర్నలిస్టులు అనుమానించి తమ ఫోన్లను ల్యాబ్ పరీక్షలకు పంపగా, అవి పెగాసస్ స్పైవేర్ హ్యాకింగ్‌కు గురయ్యాయని తెలిసింది. తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షలో ఈ విషయం నిర్ధారణ అయిందని లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ప్రకటించింది. దీనితో ఆనాడు చాలా మందికి పొరపాటున అలాంటి అలర్టులు వచ్చాయన్న ఆపిల్ సంస్థ ఇచ్చిన వివరణ తప్పు అని తేలిపోయింది. 'పెగాసస్' తమ ' నిఘా సాఫ్ట్‌వేర్'ను కేవలం సార్వభౌమ దేశాల ప్రభుత్వాలకే విక్రయిస్తామని, వ్యక్తులకు, ప్రయివేట్ సంస్థలకు విక్రయించమని కూడా ఇజ్రాయెల్‌కు చెందిన ఆ సంస్థ స్పష్టంగా పేర్కొంది. భారత్‌కు చెందిన నిఘా విభాగం సైతం ఇదే సంస్థ నుంచి కొంత హార్డ్‌వేర్‌ను 2017లో కొనుగోలు చేసినట్లు మనదేశ వాణిజ్య గణాంకాల్లో కూడా వివరాలు స్పష్టంగా గతంలోనే వెల్లడైంది. ఈ స్పైవేర్ సహాయంతో మన భారతదేశంలోని ప్రముఖుల





విపక్ష, అనుమానిత స్వపక్ష రాజకీయవేత్తల, సామాజిక కార్యకర్తల, న్యాయమూర్తుల, జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేసి వారి వ్యక్తిగత సంభాషణలు, ఇతర గోప్యతగల సమాచారాన్ని అధికార వర్గాలు భారతీయ చట్టాలకు వ్యతిరేకంగా సేకరించారని 2021 జులై నెలలో అంతర్జాతీయ మీడియాలో సంచలన కథనాలు కూడా వెలువడిన విషయం తెలిసిందే. ఈ వివాదాన్ని కప్పిపుచ్చే ఉద్దేశంతోనే భారత ప్రభుత్వమే యాపిల్ సంస్థపై ఒత్తిడిని తీసుకువచ్చి తప్పుడు అలెర్టులు ఇతర దేశాలకు కూడా వచ్చాయని చెప్పించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. భారత్ లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల ఐఫోన్ల యూజర్లకు ఇలా పొరపాటున అలర్టు వెళ్లాయి అని ఆపిల్ ఆనాడు బొంకింది. రాహుల్‌గాంధీతో సహా పలువురు విపక్ష నేతలు, జడ్జీలు సామాజిక కార్యకర్తల ఫోన్లహ్యాకింగ్ ఉదతం గతంలో పార్లమెంటులోనూ కుదిపేసింది.ఇంత జరిగినా తాముస్పైవేర్‌ను కొనలేదు. వినియోగించలేదు అని కేంద్ర ప్రభుత్వం చెప్పకపోవడం గమనార్హం. భారత రక్షణ నిఘా విభాగానికి చెందిన సిగ్నల్ ఇంటెలిజెంట్ డైరెక్టరేట్ గతంలో 'కాగ్నైసైట్' అనే సంస్థ నుంచి నిఘా పరికరాలు కొనుగోలు చేసిందని ఆరోపణలు వచ్చాయి. ఏదిఏమైనా దేశపౌరుల విపక్ష నేతల,న్యాయమూర్తుల, జర్నలిస్టుల వ్యక్తిగత గోప్య సమాచారాన్ని సేకరించడం చట్టరీత్యా నైతికంగా కూడా క్షమించరాని నేరం.ఇలాంటి నీతిబాహ్య విషయాలకు కేంద్ర ప్రభుత్వమే పూనుకోవటం శోచనీయం. ♦


# పార్టీలో అంతరాలవల్లే ఎన్నికల్లో వైఫల్యం!


మోటె చిరంజీవి

స్వరాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కొత్త పథకాలు కొత్త కార్యక్రమాలతో రాష్ట్రం ముందుకు సాగుతున్న శుభ తరుణంలో కొత్త రాష్ట్రంలో కొత్త పాలనకు శ్రీకారం చుట్టారు. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణరాష్ట్రం సాధించుకున్న తర్వాత టిఆర్‌ఎస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ వచ్చింది. ఆ మెజారిటీతో తెలంగాణ రాష్ట్రంలో కెసిర్ ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనేటువంటి అంశాలను తీసుకుని తెలంగాణ రాష్ట్రంకోసం అనేక ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి ధ్యేయంగా రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటుతో పాటు భూమికి నీళ్లు అందిస్తే భూతల్లి నుండి బంగారాన్ని పండించవచ్చు అనేవిషయాన్ని గ్రహించి అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మించి తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి తెలంగాణ రాష్ట్రంలో భూగర్భజలాలను పెంచారు. నీటిని వృధా చేయకుండా చెరువులలో కాలువలలో ఉన్నటువంటి నీటిని సమృద్ధిగా వాడడానికి చెరువులను పూడిక తీసి మిషన్ కాకతీయ అనే పథకంతో చెరువుల మరమ్మత్తులు చేసి నీటి నిల్వలను పెంచారు. ఈ విధంగా నీటిని సమృద్ధిగా వాడుకున్నారు. నిధుల విషయానికొస్తే దేశంలోనే అత్యధికంగా నిధులు సమకూర్చేలా జిడిపి పెరిగినటువంటి విషయం అందరికీ విదితమే.నియామకాల విషయంలో1,60,000 పై చిలుకు ఉద్యోగాలను భర్తీచేసి, మిగతా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది. కానీ టిఎస్పీఎస్సీ తప్పిదాలు, పేపర్ లీకేజీల ద్వారా ప్రభుత్వం అప్రతిష్ట పాలైంది. దాన్ని బహిరంగంగానే తప్పు అని ఒప్పుకోకపోవడం టిఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ తప్పిదం.బిఆర్‌ఎస్ నాయకుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే ప్రాధాన్యతనివ్వకపోవడం, కొంత మందికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం, జెండాలు మోసిఉద్యమం చేసినటువంటి ఉద్యమకారులను నాయకులను పట్టించుకోలేని పరిస్థితి దాపురించింది.మొదటి ఐదేళ్లు బాగానే పర్వాలేదనిపించిన తర్వాత ఐదేళ్ల పాలన కెసిఆర్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఏర్పడడం జరిగింది. 2018లో సరైన మెజారిటీ వచ్చిన పక్క పార్టీల నుండి చాలా మందిని పార్టీలో చేర్చుకొని, వచ్చినటువంటి వారికి పెద్దపీట వేస్తూ అనేకపదవులు ఇచ్చారు. పార్టీ జెండాను నమ్ముకున్నటువంటి వారిని నట్టేటా ముంచారు. ఎమ్మెల్యేలు సైతం వారి క్యాడర్‌ను కాపాడుకోలేకపోయారు. వాళ్ల పరిధిలో ఉన్నగుడి, బడి,మార్కెట్, గ్రంథాలయం వంటి వాటిళ్లలో కూడా నామినేటెడ్ పదవులను భర్తీ చేయలేకపోయారు. తొమ్మిదేళ్ల పాలనలో కొన్ని మార్కెట్లలో, కొన్ని దేవాలయాల్లో 8 సంవత్సరాలు కమిటీ లేకుండా ఉండడం వారి, స్వార్థబుద్ధికి నిదర్శనం. వేరే నాయకుడు ఎదగకూడదు కార్యకర్త ఎదుగకూడదు అనే ఉద్దేశ్యంతో ఎటువంటి పదవులు ఇవ్వకుండా తాత్సారం చేస్తే,అలాంటి నాయకులను ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైతం మట్టికరిపించారు. నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను గుర్తించ




లేక మాటలు చెప్పేవాళ్లకు పెద్దపీట వేశారు.పనిచేసే వాళ్లను పక్కన పెట్టారు. ముఖ్యమంత్రి మంత్రులతో పని ఉన్నప్పుడు వారిని కలిసేందుకు వెళ్లినప్పుడు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం, వారి సమస్యలను వినకపోవడం, వారి పనులను చేయకపోవడం కూడా నాయకులు జీర్ణించుకోలేకపోయారు. ఊకదంపుడు ఉపన్యాసాలు మాత్రమే ఇస్తూ, పార్టీ కార్యకర్తలను కాపాడుకోలేకపోయారు. అతి ముఖ్యమైన విషయమేమిటంటే 35 నియోజకవర్గాల్లో వ్యక్తులను మారిస్తే గెలిచేసీట్లను సైతం కోల్పోవడం బాధాకరమైన విషయం. అన్నీ తెలిసి ఉండి వ్యక్తులను మార్చలేదు. సిఎం రేవంత్‌రెడ్డి ఉచ్చులో పడి కెసిఆర్ సిట్టింగులకి సీట్లు ఇచ్చి, అధికారాన్ని కోల్పోయారు. సీట్లు మార్చిన దగ్గర ఫలితాలు వచ్చాయి. 100 మంది ఓటర్లకు ఒక బూతు ఇన్‌చార్జిని పెట్టి, మానిటరింగ్ చేయమంటే కూడా వారు సరిగా చేయకపోవడం, కొంత మందిని నమ్ముకొని పనులు అప్పగిస్తే వారు అసంపూర్తిగా పనిచేశారు. మీడియా వారిని సైతం చులకనగా మాట్లాడుతూ, చులకన చేస్తూ చూడడం వల్ల కూడా తప్పు జరిగిపోయి వారు ఓటమిచెందారు. కిందిస్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. అలాగే గత పది,పదిహేను సంవత్సరాల నుండి ఉన్నటువంటి ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. కొంత మంది ఎమ్మెల్యేల పేర్లుచెప్పి అక్రమంగా సంపాదించుకోవడమే కాక, అనేక ఆక్రమణలు సైతం ఆక్రమించుకున్నారు. కుల సంఘాలతో సైతం చర్చలు జరపలేదు. పైపైకి మాత్రమే చర్చలు జరిపి వదిలేయడం జరిగింది. ఇక్కడ వ్యతిరేకతతోపాటు రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు, మిగతా ముఖ్య నాయకులు చెప్పినటువంటి సమస్యలను వినకుండా పెడచెవిన పెట్టడం జరిగింది. సమస్య ఉన్నదని చెప్పినా స్పందించలేదు. నాయకున్ని నమ్ముకున్నటువంటి వారు ఎన్నిసార్లు పదవులు కావాలని మొరపెట్టుకున్నప్పటికీ ఇవ్వకుండా ఆలస్యం చేయడం జరిగింది. ఇవన్నీ ఒక్కఎత్తు అయితే అనేక వర్గాలు ఏర్పడి,వర్గపోరు నడుస్తున్నటువంటి సమయం.ఇవన్నీ కూడా అభ్యర్థిఓడిపోవడానికి గల కారణాలు. ఇదే కాకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం స్పందించలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు పెంచే వేతనంలో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వారు దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వలేదని ప్రభుత్వంపై బహిరంగంగానే విమర్శలు చేశారు. వీటితోపాటు కర్ణాటకలో అమలు చేసిన ఆరు గ్యారంటీలు, తద్వారా ఏర్పడిన ప్రభుత్వం,ఆ అంశాలనే తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు వెళ్లి,సంపూర్ణమైన గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసినటువంటి తప్పులను వెతికే పనిలో నిమగ్నమైంది కాంగ్రెస్ ప్రభుత్వం.పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రం కూడా అసెంబ్లీ వేదికగా విడుదల చేశారు. ఏదిఏమైనా 9ఏళ్ల పాలనలో అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ నాయకులను పట్టించుకోలేదు. నాయకుల సమస్యలను వినలేదు. సలహాలు సూచనలు చెబుతున్న బిఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వినలేదనే విషయాన్ని ఆ పార్టీ నేతలే బహిరంగంగా తెలుపుతున్నారు.కార్యకర్తలను కాపాడుకోలేని నాయకులు ఎంతోకాలం అధికారంలో నిలువరని విశ్లేషకులుఅభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలే ప్రధానంగా వినిపించాయి. అలాగే తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులు ఆర్థికంగా మానసికంగా గురైనప్పటికీ వారిని ఆదుకునే నాథుడేలేడు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీకార్డులు, వంటివి గత ప్రభుత్వాలలో నిరంతర ప్రక్రియలుగాఉండేవి. ఎప్పటికప్పుడు అప్లై చేసుకుని పొందేవారు. కానీ 9 ఏళ్ల నుండి ఒక్క కార్డు కూడా ఇవ్వని పరిస్థితి. డబుల్‌బెడ్‌రూమ్‌లను నిర్మించి అక్కడక్కడ ఇచ్చినప్పటికిని ఎక్కువ ప్రాంతాలలో ఇవ్వనటువంటి దుస్థితి కూడా ఏర్పడింది. కొంత మంది నాయకులు, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతాలలోని సమస్యలను వారికి తెలిపినప్పటికీ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లలేకపోయారు. ఇప్పటికైనా బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తల కోసం సమయాన్ని కేటాయించాలి. ♦

> మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.
>
> 
>
> అరిస్టాటిల్

> విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.
>
> 
>
> డబ్ల్యు.ఎమర్సన్

# ప్రజావాక్కు



### ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలంటే ఆ అభ్యర్థికి ముందుగా వైద్యపరీక్షలన్నీ చేసి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని రుజువైతే ఉద్యోగానికి అర్హుడిగా పరిగణిస్తారు. లేకపోతే తీసుకోరు. అలాంటప్పుడు పాలనకు బాధ్యత వహించే రాజకీయ నాయకులు తమ ఆరోగ్యవివరాలను కూడా ప్రజలకు తెలియ చేయడం వారిబాధ్యత. ఎలక్షన్ కమిషన్ వారు ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడంలేదో తెలియడంలేదు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాయకుల ఆరోగ్య వివరాలు వెల్లడించాలి. గతంలోజరిగిన ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఆర్థికపరమైన ఆస్తులను ప్రకటించినట్లే తమ ఆరోగ్య స్థితిగతుల్ని కూడా ప్రజలకు తెలియచేయాలని ఐఎంఏ వెల్లడించింది. ఐదేళ్లపాటు రాజకీయ ఒత్తిడిని తట్టుకుని ప్రజాసేవ చేయగలరా లేదా అని తెలుసుకోవడం ప్రజల హక్కు. ఒక నేత తనకున్న అనారోగ్య సమస్యలను పూర్తిగా దాచిపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత దురదృష్టవశాత్తు తాను మరణిస్తే మళ్లీ ఉప ఎన్నిక జరిపి ఇంకో నాయకున్ని ఎన్నుకోవాలి.

-కె. శ్రావణి, హైదరాబాద్

### ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో మార్పు కనిపిస్తుంది. ఎండ తీవ్రత తగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది. ఉదయం 7 గంటల వరకు పొగమంచు చట్టంగా అలముకుంటుంది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహన డ్రైవర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ముందున్నవాహనాలు, రోడ్డు మార్జిన్లు స్పష్టంగా కనిపించడంలేదు. జాతీయ రహదా రులపై ప్రయాణం ఇబ్బందిగా మారుతుంది. డ్రైవర్లు వాహనాల హెడ్లైట్లు ఇష్టానుసారం మారుస్తుండడంతో ప్రమా దాలు జరుగుతున్నాయి. పొగమంచు కారణంగా కర్ణాటకలో జరిగిన ప్రమాదంలో కొంతమంది మృత్యువాతపడడం కలచివేస్తుంది. వీలైనంత వరకు పొగమంచులో ప్రయాణం చేయరాదు. ఒకవేళ ప్రయాణించాల్సి వస్తే లోబీమ్ లైట్లు వాడుతూ ప్రయాణించాలి.

-సి. చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

### విలువలు నేర్పాలి

పాఠశాలల్లో సిలబస్ కేవలం మార్కుల కోసమే కాదు, సమకాలీన సమాజంలో జీవించడానికి ఉపయోగపడాలి. ఆరోగ్యం, సాధారణంగా వచ్చేవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఎథిక్స్,నలుగురితో ఎలా మాట్లాడాలి. ఎలా మెలగాలి, నలుగురికి సహాయం ఎలా చేయాలి, ప్రాథమిక హక్కులు, విధులు వగైరా సిలబస్‌లో ఉండాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

### ఉచితాలతో ఖజానా ఖాళీ

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు.చీరెలు,ధోవతులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, పప్పులు ఉప్పులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాలో పైసాలేకుండా చేశారు. కానీ కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు మహాలక్ష్మిపథకం పేరుతో డబ్బులు ఇస్తున్నారు.అంతేకాకుండా బస్సులో ప్రయాణం కూడా ఉచితం చేశారు.అన్ని వయసుల వారికి పెన్షన్ ఇస్తున్నారు. ఇవికాక రైతుబంధు, దళితబంధు, మహిళాబంధు ఆబంధు ఈ బంధు అని చెప్పి వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తామన్నారు. ఓట్లకోసం అధికారంకోసం ఏమేమో చేస్తున్నారు.గతంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వమే కాదు కాంగ్రెస్ అంతకన్న ముందు తెలుగుదేశం పార్టీలుకూడా ఎన్నో సంక్షేమ పథకాలు అందించాయి.

-రాశి, హైదరాబాద్

### రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పాస్‌కావడం హర్షణీయం. అయితే ఈ రిజర్వేషన్లు మరో ఆరేళ్ల తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని రాజ్యాంగ సవరణ బిల్లులో పేర్కొనడం జరిగింది. దీనికి కారణాలు ఏమైనా కాంగ్రెస్‌తోసహా అన్ని ప్రతిపక్ష పార్టీలు బాధ్యతగా మెలగాలి.మహిళా రిజర్వేషన్లను మరో ఆరేళ్ల తర్వాత కాకుండా తక్షణమే అమలు చేయాలని ఇతర రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. సుదీర్ఘకాలం ఎదురు చూసిన తర్వాత దాని ఫలితాలు మన మహిళలు అనుభవించబోతున్నారు. ఈలోగా అన్ని రాజకీయ పార్టీలు తక్షణం జరగబోయే ఎన్నికల్లో 33శాతం సీట్లను మహిళా అభ్యర్థులకు స్వచ్ఛందంగా కేటాయించి ఆదర్శంగా నిలవాలి. డిమాండ్ చేయడం ప్రాధాన్యంకాదు. రాజ్యాంగ సవరణ బిల్లుతో ప్రమేయం లేకుండా ఎన్నికల్లో మహిళలకు సీట్లు కేటాయించి రాజకీయ పార్టీలు తమ నిబద్ధత చాటుకోవాలి

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### పేదరికంపై దృష్టిసారించండి

మనదేశం వేదభూమి. సాగునీరు, తాగునీరు ఇస్తే సరిపోతుంది. మన దేశంవ్యవసాయక దేశం. కట్టడాల వలన ప్రయోజనమేమి. దేవాలయాలు కట్టిస్తే దేశంలో పేదరికం పోదు. ప్రజలకు అన్నంపెట్టె ఉపాయం చూడాలి.దేశంలో ఇంకా కొన్ని చోట్ల ఆకలి, దారిద్ర్యం,నిరుద్యోగ సమస్య, పేదరికం పెరిగిపో తుంది. ఏ ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చినా ముందు ప్రజల సంగతి చూడాలి.

-ఎస్. రవి, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

05ATP27_05ATP27.qxd 08-01-2024 PM 10:38 Page 1



## ఎఫ్‌పీ షాపు ద్వారా నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయించండి

**-తహశీల్దార్‌కు విన్నవించిన పట్టణంలోని 3వ వార్డు రేషన్‌కార్డు లబ్దిదారులు**

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త


తహశీల్దార్ జి.శ్రీధరమూర్తికు విన్నవిస్తున్న 3వ వార్డు రేషన్ కార్డు లబ్ధిదారులు

ఎఫ్‌పీ షాపు ద్వారా తమకు ప్రతినెలా బియ్యం, బ్యాళ్ళు, చక్కెర ఇతరత్రా నిత్యవసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయించాలని కోరుతూ పట్టణంలోని సచివాలయం-2 పరిధిలోని 3వ వార్డుకు చెందిన రేషన్‌కార్డు లబ్దిదారులు సోమవారం తహశీల్దార్ జి.శ్రీధరమూర్తికు విన్నవించారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంకు చేరుకున్న వారు ఎఫ్‌పీ షాపు డీలర్‌పై పిర్యాదు చేశారు. గడిచిన 5 నెలలుగా డీలర్ బియ్యం తప్ప ఇతర సరుకులను పంపిణీ చేయడం లేదని ఎన్నిమార్లు అడిగినా పట్టించుకోవడంలేదన్నారు. దీంతోస్పందించిన తహశీల్దార్ సీఎస్‌డీటీ కంబక్కకు పలు సూచనలు చేశారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఎఫ్‌పీ షాపు వద్దకు వెళ్లి వీఆర్‌ఓలను అక్కడే పెట్టి లబ్దిదారులందరికీ బియ్యంతోపాటు ఇతరత్రా సరుకులు పంపిణీ చేసేలా చూడాలని సూచించారు.

## ఏవీఆర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**-పాఠశాల ఆవరణంలో భోగి మంటలు, ఆకట్టుకున్న హరిదాసులు**

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త


పాఠశాల ఆవరణంలో భోగిమంటలవద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో భోగి మంటలువేసి పాత వస్తువులను తగలబెట్టి దానిచుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. వేడుకల్లో హరిదాసుల వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలువగా పాఠశాల ఆవరణంలో రంగు రంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గాలిపటాలను ఎగురవేసి కోలాటం ప్రదర్శనలతో నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు వారి తతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పండుగ వేడుకల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా రంగవల్లుల పోటీల్లో ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు మాట్లాడుతూ సంక్రాంతి అందరికీ భోగ భాగ్యాలను ప్రసాధించాలని ఆకాంక్షించారు.

## ఏపీ ఎరుకుల సేవా సంఘం నియోజకవర్గ కమిటీ ఎన్నిక

**-నూతన కమిటీ అధ్యక్షుడిగా సాకే వసంత్, ప్రధాన కార్యదర్శిగా సాకే పురుషోత్తం**

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త


ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం నియోజకవర్గ కమిటీ బాధ్యులు

ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం ఉరవకొండ నియోజకవర్గ నూతన కమిటీ అధ్యక్షులుగా సాకే వసంత్, ప్రధాన కార్యదర్శిగా సాకే పురుషోత్తం నియమితులయ్యారు. ఏపీవైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస చక్రవర్తి, అసోసియేట్ అధ్యక్షుడు గురుగుంట్ల ప్రభాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిధిగృహం ఆవరణంలో నూతన కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వై.వీరేంద్ర, వై.గంగన్న, కార్యదర్శులుగా వై.సుబ్బరాయుడు, వై.నరసింహులు, వై.మహేంద్ర, సహాయ కార్యదర్శులుగా వై.వీరేష్, వై.శేషాద్రి, వై.ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వై.అజ్జప్పలను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతన కార్యవర్గ బాధ్యులు మాట్లాడుతూ ఎరుకుల సమస్యలను ఎప్పటికప్పుడు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేసి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎరుకలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తోడ్పడుతామని రాష్ట్ర కార్యవర్గ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలకు అండగా నిలచిన తెలుగుదేశం పార్టీ

**- రాష్ట్ర వక్కలిగ సాధికారిక అధ్యక్షులు వి.ఎం.పాండురంగప్ప**

అమరాపురం,జనవరి 8,ప్రభాతవార్త:


బీసీల పోరుబాటు దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు బీసిల బరోసా కింద పోరుబాటు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికారి అధ్యక్షులు వి.ఎం.పాండురంగప్ప, జిల్లా తెలుగురైతు కార్యదర్శి ఉగ్రనరసింహప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగప్ప మాట్లాడుతూ ఎన్టీరామారావు ఆనాడు బీసీ కులాలను గుర్తించి 24 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించి బీసలకు రాజ్యాధికారం కల్పించారన్నారు. తదనాంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 24 శాతం రిజర్వేషన్‌ను 34 శాతం పెంచి 156 కులాలను బీసీ కులాలను గుర్తించి బీసీ కులాలకు పెద్ద పీట వేసి అనేక మందికి రాజ్యాదికారం కల్పించారు. ఈ సైకో ముఖ్య మంత్రి అధికారంలోకి వచ్చన తరువాత 34 శాతం ఉన్న రిజర్వేషన్‌ను 10 శాతం తగ్గించి 24 శాతం చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 16,800 మంది బీసీలు రా.ఆదికారానికి దూరమైనారన్నారు. ఉగ్రనరసింహ మాట్లాడుతూ ఈ సైకో ముఖ్య మంత్రి హయాంలో ప్రతి పక్షాలు ప్రశ్నిస్తే బీసీ నేతల ఆస్థులు ద్వసం చేయడం, నాయకులపైన కేసులు పెట్టడం, బీసీ నాయకులను హత్య చేయడం ఈ వైయాస్సార్ ప్రభుత్వ మయాంలో బీసీ నాయకులను అనగదొక్కే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. అందువనల రాబోవు రోజుల్లో 156 బీసీ కులాలందరూ ఎకతాటిపై వచ్చి అత్యదిక స్థానాల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థులందరిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన భాద్యత బీసీ కులాలకు ఉందని ఆయన తెలిపారు. మాజి ఎంపిపిలు ఆశ్వర్థరామప్ప, ఆదినారాయణ, తాలుకా రైతు సంఘం అధ్యక్షులు రాజగోపాల్, మాజీ కన్వీర్ రామాంజనేయులు, క్రిష్టప్ప, రమేష్ స్టేట్ డైరుక్టర్లు జయరామాప్ప, తిమ్మే గౌడ్, జిల్లా రైతు కార్యదర్శి ఉగ్రనరసింహప్ప, ప్రభాకర్, తిప్పేస్వామి, శివన్న, చంద్రశేఖర్, పాఠశాల కమిటి చైర్మన్, మాజీ చైర్మన్ ఎస్ఎం మాలప్ప, సీనియర్ నాయకులు తమ్మెడపల్లి హనుమంతరాయప్ప, పాండురంగప్ప, రంగప్ప, హనుమంతరాయ, శివన్న, రంగయ్యగౌడ్, వీరకేతరాయప్ప, మంజునాథ్, శివకుమార్, రాధకృష్ణ, మాజి సర్పంచ్ మారుగౌడ్, మంజునాథ్, సినియర్ నాయకుడు ఎస్.తిమ్మప్ప, బండి రమేస్, పార్లమెంట్ డైరెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టును కలిసిన కణేకల్లు వైసిపి నాయకులు...

కణేకల్లు, జనవరి 08 ప్రభాతవార్త:


ఏపిఐఐసి ఛైర్మెన్‌ను కలిసిన వైసిపి నాయకులు...

ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కణేకల్లు మండల నాయకులు. ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్‌సిపి రాయదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించడంతో కణేకల్లు మండల నాయకులు ఆయనను కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు మండల ఎంపిపి సంధ్య, మాజీ ఎంపిపి రాజ్‌గోపాల్‌రెడ్డి, మారెంపల్లిమారెన్న, సొసైటి ఛైర్మెన్ పైనేటి తిమ్మప్ప, మాల్యం బ్రమ్మయ్య, మాద్రేగౌడ, సాక్షి విలేఖరి బాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మగపిల్లాడు పుట్టడంతో అయ్యప్పస్వామికి తులాభారం....

**భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తున్న కణేకల్లు అయ్యప్పస్వామి...**

కణేకల్లు, జనవరి 08 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆపద్బాంధవుడు అయ్యాడు. మండల కేంద్రంలోని సంజయ్ నగర్‌కు చెందిన తిప్పేస్వామి లక్ష్మి దంపతులు మగ పిల్లాడు పుట్టాలని, పుడితే చిల్లర డబ్బులతో తులాభారం చేయిస్తామని మొక్కుకున్నారు. శ్రీ అయ్యప్పస్వామి కరుణించి మగపిల్లోడు పుట్టడంతో చిల్లర డబ్బులతో తులాభారం చేసి 108టెంకాయలు కొట్టి మొక్కులను తీర్చుకున్నారు. అలాగే శ్రీ చిక్కణ్ణేశ్వర ఫాస్ట్‌పుడ్ సెంటర్ కురువ శివకి నలుగురు ఆడపిల్లలు పుట్టడంతో మణికంఠ స్వామిని వేడుకుని మగపిల్లోడు జన్మించాలని మొక్కుకున్నారు. వీరికి కూడా అయ్యప్పస్వామి కరుణించి మగ పిల్లోడిని ఇచ్చారు. ఇలాగే ఎంతో మంది భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ కలియుగ ప్రత్యక్ష దైవముగా శ్రీ అయ్యప్పస్వామి విరాజిల్లుతున్నాడు. స్వామియే శరణం అంటే అండగా ఉంటారని భక్తుల విశ్వాసం.

## రాయదుర్గంలో 9న ముస్లింల ఆత్మీయ సదస్సు....

రాయదుర్గం, జనవరి 08 ప్రభాతవార్త:

ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి మంగళవారం రాయదుర్గంలో ఆత్మీ సదస్సు నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నో ఆశలు కల్పించి ఎన్నికల్లో గెలిచాక వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలను దగా చేస్తున్నాడన్నారు. నాలుగున్నరేళ్ల నుంచి ముస్లిములకు జరుగుతున్న అన్యాయాలపై మైనార్టి ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు. పట్టణంలోని ఆజీజియా షాది మహలులో ఉదయం 11గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అంతకు ముందు ఉదయం 10.30గంటలకు బళ్లారి రోడ్డులోఎని ఎన్టీఆర్ విగ్రహం నుండి షాదీమహల్ వరకు ఊరేగింపు ఉంటుందన్నారు. శాసన మండలి మాజీ ఛైర్మెన్, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు మహమ్మద్ షరీఫ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. తెలుగుదేశం పార్టీ ఇసునతన్న రంజాన్ తోఫా వైసిపి నిర్ధాక్షిణంగా తొలగించడం అన్యాయమన్నారు. జగన్ తన పాదయాత్రలో దుల్హన్ పథకం ద్వారా మహిళకు ఇస్తున్న నగదును రెట్టింపు చేస్తానని చెప్పి, తీరా గెలిచాక ఆ పథకాన్ని నిబంధనల పేరిట నీరుగార్చడం దుర్మార్గమన్నారు. వైసిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టిల అణిచివేతను నిరసిస్తూ, మైనార్టీలో చైతన్యం తీసుకొస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మైనార్టి శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన ఫించన్లు పంపిణీ చేసిన సర్పంచు...

బొమ్మనహాళ్, జనవరి 08 ప్రభాతవార్త:


నూతన ఫించన్లను పంపిణీ చేస్తున్న సర్పంచు

మండల పరిధిలోని నేమకల్లు, ఉద్దేహాళ్ గ్రామాల్లో నూతనంగా మంజూరైన ఫించన్లను ఆయా గ్రామాల సర్పంచులు పరమేశ్వర, మాజీ సర్పంచ్ కోటిరెడ్డిలు సచివాలయం వద్ద సోమవారం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రూ.2750 ఉన్న ఫించన్‌ను రూ.3వేలుకు పెంచి లబ్దిదారులకు అందించారన్నారు. దీంతో లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారని వారు పేర్కొన్నారు. నూతనంగా మంజూరైన ఫించన్ లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని, మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వారు లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిక్కన్న, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైఖ్య కమిటి ఏర్పాటు...

కణేకల్లు, జనవరి 08 ప్రభాతవార్త:


ఎన్నికైన సభ్యులు

ఎన్ఎస్‌డబ్లు మహిళా సమైఖ్య కమిటి సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం పార్వతీ ప్రసాద్ ఆధ్వర్యంలో కమిటిని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా భాగ్యమ్మ, మండల కార్యదర్శి అబిదాబి, అధ్యక్షురాలుగా హసీనా, మండల సహాయ కార్యదర్శులు శర్మాస్‌బి, హసీనా, ఉపాధ్యక్షులు లలితమ్మ, కోశాధికారి బి.లలితమ్మ, కార్యవర్గ సభ్యులు గౌసియా, షర్మున్, గౌసియాబి, తహరబి, రుక్మిణి, మారెక్కతో పాటు మరో 45మందితో కమిటి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గౌస్‌పీరా, మండల సహాయ కార్యదర్శి ముల్లాసర్మస్‌వలీ, జిఎం బాష తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై ఎస్మా సరికాదు.. చర్చలతో సమస్య పరిష్కరించాలి

**- పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం తగదు**

**- టిఎన్ఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు జవనడుకు రంగ**

గుడిబండ, జనవరి 8 ప్రభాతవార్త


విలేకరులతో మాట్లాడుతున్న జవనడుగు రంగా యాదవ్

తమ సమస్యలు పరిష్కరించానలి కోరుతూ గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై వైకాపా ప్రభుత్వం ఎస్మాప్రయోగించడం సరికాదని టిఎన్ఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు జవనడుకు రంగాయాదవ్ అన్నారు. సోమవారం మడకశిర పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు సహాయకులు తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని, సమాన, వేతనం, న్యాయస్థానం తీర్పు అమలు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చడం తదితర న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపైన ఎస్మా ఉపయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేయడమేనని అన్నారు. ఇది ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ కార్యకర్తలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు.

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన జిబి శివకుమార్

గుడిబండ, జనవరి 8 ప్రభాతవార్త


మంత్రితో సమావేశంలో పాల్గొన్న జిబి శివకుమార్

గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైకాపా జిల్లాప్రధాన కార్యదర్శి గుడిబండ జిబి శివకుమార్ కలిశారు. ఈ సందర్భంగా హిందూపురం నియోకవర్గం కిరికెర గ్రామంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ మార్యద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో మడకశిర నియోజకవర్గం రాజకీయాల గురించి మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చరి ్చంచారు. దీనికి మంత్రి స్పందిస్తూ మడకశిర నియోజకవర్గానికి అతి త్వరలో మంచి రోజులు వస్తాయని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## గ్రామాభివృద్ధిలో ముందడుగు వేస్తున్న మద్దనకుంట నవనిర్మాణ యువసేన

అమరాపురం,జనవరి 8,ప్రభాతవార్త:


నట్ పుస్తకాల పంపిణి దృశ్యం

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామం నందు క్రికెట్ క్రీడా స్పూర్తితో గ్రామ యువకులు మద్దన కుంట నవనిర్మాణ యువసేన సంఘాన్ని 2013లో ఏర్పాటు చేశారు. అయితే క్రికెట్ వంటి ఆటపోటిలే కాకుండా గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని లక్ష్యంతో డ్రైనేజీ క్లినింగ్ మరియు రోడ్డు ప్రక్కల ఉన్న కలుపు మొక్కలను తొలగించడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముఖ్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాభావృద్ధి తోడ్పడలనే లక్ష్యంతో నోట్ పుస్తకాలు మనియు విద్యాసామాగ్రిని అందజేయడంతో పాటు కరోనా సమయంలో గ్రామ ప్రజలకు మద్దనకుంట నవనిర్మాణ యువసేన ఆధ్వర్యంలో మాస్కులు అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకోని ఈ నెల 13 నుండి 14వ తేది వరకు యువతకు క్రికెట్ పోటిలు నిర్వహించడంతో పాటు 15వ తేదిన మహిళలకు ముగ్గల పోటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యువ సేన సభ్యులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ సెలబ్రేషన్స్

శెట్టూరు, జనవరి 8 ప్రభాతవార్త


విజ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కళ్యాణదుర్గం పట్టణ బ్రాంచ్ విజ్ఞాన జ్యోతి స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. విద్యార్థులను చక్కగా అలంకరణ చేసి హరిదాసులో వేషాన్ని చేసిచిరుధాన్యాల పండగ సంక్రాంతి పండుగ అనిచిన్న పిల్లలకు పాఠశాల ఉపాధ్యాయులు వారికి తెలియజేశారు. పాఠశాల ఆవరణంలో భోగి మంటలు వేసి పిల్లతో కలిసి ఉపాధ్యాయులు కూడా భోగి పాటలకు నృత్యం చేశారు. మంట కలిసి పోతున్న సాంప్రదాయాలను, జీవనం పోసే విధంగా విజ్ఞాన జ్యోతి స్కూల్‌లో ఈ రోజు ముగ్గుల పోటీలు రంగురంగుల రంగవల్లికలు, మధ్యలో గొబ్బెమ్మను పెట్టి చుట్టూ నృత్యం చేశారు. పిల్లలు ఉపాధ్యాయులు భోగి మంటలు చిరుధాన్యాలను పిల్లలకు చూపిస్తూ సంక్రాంతి పండుగ అసలు సిసలైన తెలుగు జాతి పండుగని పిల్లలకు తెలియజేశారు. రేపటి నుంచి పాఠశాలకు సెలవులు ఉన్నాయి. కాబట్టి సంక్రాంతి పండుగ తమపిల్లల వారి ఇళ్లల్లో కూడా ఇలాగే జరుపుకునే విధంగా వారికి తెలియజేశారు. పిల్లలకు చదువుతోపాటు మన సాంప్రదాయాలను కూడా పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్నిపిల్లల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం

యాడికి, జనవరి 8 ప్రభాతవార్త


రక్తదానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం సమీపంలో సోమవారం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మండలంలో తమ సేవలు 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యక్షులు బండారు బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం సేవా బ్లడ్ సెంటర్ తాడిపత్రి వారి సహకారంతో నిర్వహించారు. యాడికి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావు, తాడిపత్రి సేవాబ్లడ్ సెంటర్ మేనేజర్ అశోక్‌కుమార్‌లు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అదేవిధంగా సేవా బ్లడ్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. రక్తం అవసరమైన వారు ఈ స్టిక్కర్లలోని నెంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు. ఇందులో భాగంగా 85 మంది రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని తలసేమియా, గర్భవతులు, ప్రమాదంలో గాయపడిన వారికి అందించనున్నట్లు బాలకృష్ణ తెలిపారు.

## నేటి నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు

యాడికి, జనవరి 8 ప్రభాతవార్త


కార్యక్రమం నిర్వహణ గురించి వివరిస్తున్న ఎంఇఓ కాశెప్ప

మండల వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు మంగళవారం నుండి ప్రారంభంకానున్నట్లు సోమవారం ఎంఇఓ కాశెప్ప తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో తదితర క్రీడలు నిర్వహిస్తారని పెద్దఎత్తున క్రీడాకారులు పాల్గొంటారన్నారు. నేటి నుండి ప్రారంభం కానున్న క్రికెట్ యాడికి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో, ఆదర్శ పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10నుండి 24వతేదీ వరకు మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలు నిర్వహించన్నుట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని ఇందులో రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి నాగేంద్రబాబు, యాడికి నుండి లోకేశ్వరి, ఓబులమ్మ, ఆదర్శ పాఠశాల నుండి వీరేష్‌లు వున్నట్లు ఎంఇఓ తెలిపారు.

## అయోధ్యరాముని అక్షింతల శోభాయాత్ర

యాడికి, జనవరి 8 ప్రభాతవార్త


భక్తులకు అక్షింతలు అందచేస్తున్న దృశ్యం

మండలంలోని రాయల చెరువు గ్రామంలో సోమవారం గ్రామ భక్తుల ఆధ్వర్యంలో అయోధ్యరాముని శోభయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ నెల 22వతేదీన అయోధ్య రాముని ఆలయం ప్రారంభం రోజును పురస్కరించుకుని భక్తులు అక్షింతలు వారి ఇళ్లల్లోని సీతారాముల చిత్రపటాలపై చల్లాలని రాయలచెరువు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఈ శోభాయాత్ర నిర్వహించి రామనామ స్మరణ జపిస్తూ శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## ఇరువురి మధ్య ఘర్షణ

యల్లనూరు, జనవరి 8 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో ఎస్‌సి కులానికి చెందిన శివాంజినేయులు, కులశేఖర్‌లు సోమవారం గొడవపడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. శివాంజినేయులు మాఇంటివైపు సందులోరాకూడదని కులశేఖర్‌ను అడ్డుకున్నాడు. దీంతో ఇరువురు గొడవపడ్డారు. ఈ గొడవలో కులశేఖర్‌కు చేయి విరిగింది. అనంతరం కులశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## లోక్‌సభ ఎన్నికలు..... బళ్లారి క్షేత్రం ఇన్‌చార్జిగా మంత్రి నాగేంద్ర


జిల్లా మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, జనవరి08, ప్రభాతవార్త;

రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీ అధిష్టానం కర్ణాటక రాష్ట్రంలో 28 ఎంపీ క్షేత్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంచాలకుల్ని నియమిస్తూ ప్రకటన జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, సోమవారంనాడు ఈ మేరకు అధీకృత ప్రకటన విడుదల చేశారు. బళ్లారి లోక్‌సభ క్షేత్రానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్రను నియమించారు. బళ్లారి లోక్‌సభ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి నాగేంద్రను ఎన్నికల బరిలో అభ్యరి ్థగా పోటీ చేయించాలన్న అభిప్రాయం పార్టీవర్గాల ద్వారా వ్యక్తమయ్యింది. అయితే పార్టీ ఆయనను ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించడంతో నాగేంద్ర పార్టీ అభ్యర్థి కాదనే విషయం వెల్లడయ్యింది. తన సోదరుడు బి.వెంకటేష్‌ప్రసాద్‌ను రంగంలోకి దించేందుకు మంత్రి నాగేంద్ర యోచిస్తున్నట్లు ఆయన వర్గీయుల ద్వారా తెలిసింది. పార్టీ అభ్యర్థిని నిర్ణయించే అధికారంతోపాటు అభ్యర్థించిన గెలిపించే బాధ్యత పార్టీ అధిష్టానం అప్పగించడంతో దాదాపు మంత్రి నాగేంద్ర సోదరుడికే పార్టీ టికెట్ ఇచ్చే అవకాశం లేకపోలేదు.

## ఆంధ్ర కళాసమితిచే ముగ్గుల పోటీలు

బళ్లారి, జనవరి08, ప్రభాతవార్త;


విజేతలైన వారికి బహుమతులను ప్రదానం చేస్తున్న దృశ్యం

నగరంలోని కౌల్‌బజార్ రోడ్డులోని కిత్తూరు రాణి చెన్నమ్మ స్మారక హాల్ ఆవరణలో ఆంధ్ర కళాసమితి ఆధ్వర్యంలో ఆదివారంనాడు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో 80 మంది మహిళలు, బాలికలు పాల్గొనడం ద్వారా ముగ్గుల పోటీలకు మెరుపు తెచ్చారు. మాజీ మేయర్ రాజేశ్వరి సుబ్బరాయుడు ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఆంధ్రకళా సమితి అధ్యక్షుడు ముళ్లంగి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరిలో సంక్రాంతి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతుల ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. 100 సంవత్సరాలుగా ఆంధ్రకళా సమితి నగరంలో అనేక సాహితీ, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవ చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యక్షుడు కనుగోలు శ్యామసుందర్, ఎం.రామాంజినేయులు, కార్యదర్శి భీమనేని భాస్కర్‌నాయుడు, ట్రెజరర్ కె.రాజశేఖర్, భీమనేనిప్రసాద్, లాల్‌ప్రసాద్, సురేంద్రబాబు, జయప్రకాష్, నేతి రఘురామ్, జి.వెంకటేశులు, ఎస్.వెంకుమాంబ, పి.ఎం.నటరాజ్, చెన్నకేశవులు పాల్గొన్నారు. పోటీల్లో జడ్జిలుగా శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి సౌమ్య, ప్రేమలీల వ్యవహరించారు. పోటీల్లో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమానాలు అందజేశారు. రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు సమితి పదాధికారులు పంపిణీ చేశారు.

## క్రీడల ద్వారా శరీరక, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు - ఐజీపీ లోకేష్‌కుమార్

బళ్లారి, జనవరి08, ప్రభాతవార్త;


టెన్నిస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను పంపిణీ చేస్తున్న ఐజీపీ లోకేష్‌కుమార్

మానవుడు ఎప్పుడూ చురుగ్గా ఉండాల్సిన చోట శరీరక, మానసిక ఒత్తిడిని దూరం చేసి మానసిక ఆరోగ్యాన్ని సమతుల్యంగా ఉంచేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని ఐజీపీ లోకేష్‌కుమార్ అన్నారు. నగరంలోని జింకానాలో జేఎసడబ్ల్యూ జింకానా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఎస్‌డబ్ల్యూ కప్ టెన్నిస టోర్నమెంట్ విజేతలకు బహుమతులను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. మీట్‌లో 120 మంది సింగిల్స్ క్రీడాకారులు, 140 మంది డబుల్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో సూర్యప్రకాష్, డా.సింగిల్స్‌లో అరవింద్‌పటేల్ 55కి పైగా డబుల్స్‌లో అరవింద్‌పటేల్, ఉదయభాస్కర్, 55కి పైగా రన్నింగ్ రేస్‌లో విరుపాక్షిరెడ్డి, మంజునా్, దావనగెరె జీవిత భాగస్వామి మంజునాథ్, సింగిల్స్ విజేత విరుపాక్షిరెడ్డి, సింధనూరు సింగిల్స్ రన్నర్ సి.టి.పాటిల్, 45కి పైగా డబుల్స్ విజేత విరుపాక్షి, బెల్లు శ్రీనివాసులు, విరుపాక్షి, దావణగెరెకు చెందిన బాడీ, అనిల్, బాగల్‌కోట్‌కు చెందిన సచిన్‌లు సింగిల్స్ విన్నర్‌గా, రన్నరప్ చేతన్ తుమకూరు, 35 యేళ్ల పైబడిన వారు, డబుల్స్ విజేతలుగా సింధనూరుకు చెందిన మనీష్, రవిరాజ్, డబుల్స్ రన్నింగ్ రేస్‌లో దావణగెరెకు చెందిన రుద్రేష్, సింగిల్స్, సింగిల్స్‌లో దావణగెరెకు చెందిన విశాల్, వినయ్, రన్నరప్, వివిధ విభాగాల్లో విజేతలకు ఐజీపీ లోకేష్‌కుమార్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ బండారు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహ్మద్ జుబేర్, పోలీసు జింఖానా ప్రెసిడెంట్ కె.జితేంద్ర, సెక్రటరీ జీఎం రవిరాజశేఖర్‌రెడ్డి, కాంద్ర సతీష్‌కుమార్, జేఎస్‌డబ్ల్యూ అధ్యక్షులు మురుగన్, నాయకులు ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఆవిర్భావం నుండి నమ్మకంగా సేవ చేస్తున్న ఎంపీ టికెట్టు ఇవ్వండి..!

**-విలేఖరుల సమావేశంలో పార్టీ అధిష్టానాన్ని కోరిన లాయర్ వాల్మీకి శీనప్ప -బోయల సంఖ్యా బలాన్ని గుర్తించి ఒక్క అవకాశం కల్పించాలని వినతి**

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న అడ్వకేట్ వాల్మీకి శీనప్ప

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు నమ్మకంగా పార్టీకు సేవ చేస్తూ వస్తున్నానని తనకు ఈసారి అనంత పురం పార్లమెంటు స్థానానికి పార్టీ అదిష్టానం టికెట్టును కేటాయించాలని ఉరవకొండ పట్టణానికి చెందిన లాయర్ వాల్మీకి శీనప్ప కోరారు. పట్టణంలోని స్థానిక వాల్మీకి కళ్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బోయ వాల్మీకులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లాయర్ వాల్మీకి శీనప్ప మాట్లాడుతూ తాను శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం అనంతపురంలో తెలుగునాడు విద్యార్థి సంఘాన్ని స్థాపించి నాడు విద్యార్థుల తరపున అనేక పోరాటాలు చేశానన్నారు. ఎన్టీఆర్ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసి 1992లో టీఎన్టీయుసీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించానన్నారు. 1999లో అనంతపురం జిల్లా పార్లమెంటు స్థానానికి ఎంపీ టికెట్టుకు తన పేరును ప్రకటించగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో బీ-ఫారమ్‌ను తీసుకున్నానని అయితే ఒక పత్రిక అధినేత ఒత్తిడి మేరకు ఆయన పత్రికలో పనిచేస్తున్న వ్యక్తికి ఖచ్చితంగా ఎంపీ టికెట్టు ఇవ్వాలన్న ఉద్దేశంతో మార్పుచేసి కాలవ శ్రీనివాసులకు టికెట్టు ఇచ్చారన్నారు. పార్టీ మారాలని ఎన్ని ఒత్తిడులు వచ్చినా ధైర్యంగా నిలబడి పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నానన్నారు. వాల్మీకి సమాజానికి చెందిన నేను ఈసారి అనంతపురం జిల్లా పార్లమెంటు స్థానానికి టికెట్టు ఆశిస్తున్నానన్నారు. జిల్లాలోని పార్లమెంటు సెగ్మెంట్‌లో ఉన్న నియోజకవర్గాలు రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి, శింగనమలలో లక్షలాది మంది బోయ వాల్మీకి ఓటర్లు తెలుగుదేశం పార్టీవైపు ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపును ప్రభావితం చేసే వాల్మీకి ఓటర్లు కనుక ఈసారి ఎన్నికలకు సంబంధించిన టికెట్టును తాను ఆశిస్తున్నానని లాయర్ వాల్మీకి శీనప్ప తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ అనంతపురం పార్లమెంటు ఉపాధ్యక్షుడు రేగటి నాగరాజు, పార్టీ మండల కార్యదర్శి మోపిడి గోవిందు, సీనియర్ నాయకులు బావిగడ్డ ఎర్రిస్వామి, ఇంద్రావతి సురేంద్ర, సుధాకర్, గోపాల్, ఓబులేసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడిచేసిన వైసీపీ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలి..!

**-ఉరవకొండలో ప్రధాన కూడలిలో బైటాయించి టీడీపీ ఆందోళన**

**-జర్నలిస్టుల విధి నిర్వహణను అడ్డుకోవడం దారుణమని మండిపాటు**

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త

విధి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీస్తు న్న జర్నలిస్టులు సంపత్ కుమార్, ఎర్రిస్వామి, మంజునాధ్, భీమన్నలపై దాడిచేసి వెంబడించి కొట్టి


ప్రధాన కూడలిలో బైటాయించి ఆందోళన నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు


ఆందోళనకారులను సర్దిచెబుతున్న యుపీఎస్ సీఐ తిమ్మయ్య

వారి కెమెరాలు, మొబైల్ ఫోన్లను ధ్వంసం చేసేందుకు యత్నించిన వైసీపీ కార్యకర్తలపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ సోమవారం ఉరవకొం డ పట్టణంలోని ప్రధాన కూడలిలో బైటాయించి ఆందోళన నిర్వహించింది. పార్టీ కార్యాలయం నుండి వైసీపీకు, ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేఖంగా నినాదాలుచేస్తూ ర్యాలీనిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడు తూ ఆదివారం జరిగిన వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర కార్య క్ర మానికి చెందిన ఫోటోలు తీసుకొంటున్న తరుణంలో అక్కడికి చేరుకున్న వైసీపీ కార్యకర్తలు విలేఖరులను వెంబడించి కొట్టి చంపుతామని బెదిరింపుల కు పాల్పడ్డారని దీన్ని బట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత పకడ్బందీగా ఉన్నాయో అర్థం అవుతుందన్నారు. సమాజనంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న మీడియాకే రక్షణ లేకుండా పోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్తలను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిందితులను అరెస్టు చేసేంతవరకు కదిలేదని భీష్మించగా సీఐ యం.తిమ్మయ్య సిబ్బందితో అక్కడకు చేరుకొని తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళనల విరమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, యం.రామాంజినేయులు రేగటి నాగరాజు, డి.పురుషోత్తం, లాయర్ శీనప్ప, ప్యారం కేశవానంద, వి.సుంకరత్నమ్మ, యర్రగుంట్ల వెంకటేష్, పి.రాజేష్, నర్రా కేశన్న, వేల్పుల శ్రీనివాసులు, కొట్టాలపల్లి రంగనాయకులు, సుధాకర్, మనిచౌదరి, నిమ్మల ప్రసాద్, కుమారస్వామి, గోపాల్, వడ్డే లాలుస్వామి గమ్ ప్రభాకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**దాడిని ఖండించిన సీపీఎం, సీపీఐ నాయకులు :** జర్నలిస్టులపై జరిగిన భౌతిక దాడిని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రంగారెడ్డి, సీపీఐ తాలుకా సహాయ కార్యదర్శి కె.మనోహర్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ తదితరులు వేరువేరు ప్రకటనల్లో ఖండించారు. ఏపీయుడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి వి.రమేష్‌బాబు, సీనియర్ జర్నలిస్టులు కె.ఆనంద్‌రావు, పి.షేక్షావలి, నరసింహనాయక్, అమరేష్, సుధాకర్, మైనుద్దీన్, ఎర్రిస్వామి, నాగరాజు, రమేష్ తదితరులు జర్నలిస్టులపై దాడిని ఖండించారు.

**పోలీస్ స్టేషన్‌లో ఘటనపై పిర్యాదు :** ఆదివారం జరిగిన దాడి విషయమై పోలీసులు పిర్యాదు అందింది. జర్నలిస్టు భీమన్న తనతోపాటు ఫోటో జర్నలిస్టు సంపత్‌కుమార్, జర్నలిస్టులు ఎర్రిస్వామి, మంజునాథ్‌లపై జరిగిన దాడిని వివరిస్తూ బాధ్యులైన వైసీపీ కార్యకర్తలు, వారిని ప్రోత్సహించిన వారిపై చర్యలు కోరుతూ సీఐ యం.తిమ్మయ్యకు రాతమూలకంగా వారి సంస్థ యాజమాన్య బాధ్యులతో కలిసి పిర్యాదు చేశారు.

## ఎస్మాకు తగ్గేదేలేదంటున్న నారీమణులు

**గుత్తి, జనవరి 8 ప్రభాతవార్త :** న్యాయసమ్మతమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న తమపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాని న్న ప్రయోగించడం పట్ల నారీమణులు మండిపడ్డారు. అంగన్‌వాడివర్కర్లు, హెల్పర్ల యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా సోమవారం వారు జిఒ నెంబర్ 2 ప్రతులను దహనం చేశారు. 25 రోజులుగా తాము ఆందోళన చేస్తున్నా చీమకుట్టినట్లు లేదని వారు పాలకులపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి నిర్మల, రామకృష్ణ, రమేష్, మల్లికార్జున, యూనిన్ నాయకులు గంగా, కళ్యాణి, పార్వతి, జయలక్ష్మి, శోభారాణి, బావమ్మ, నాగరత్న, కృష్ణకుమారి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.


జిఒ కాపీని దహనం చేస్తున్న దృశ్యం

## పావగడకు తుంగభద్రా నది నీటిని విడుదల చేయాలని రాష్ట్రీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా

పావగడ, జనవరి 8 ప్రభాతవార్త


తాగునీటి కోసం ధర్నా చేస్తున్న దృశ్యం

పావగడ తాలూకాకు తుంఘభద్ర నది నీటిని విడుదల చేయాలని రాష్ట్రీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ, ధర్నా నిర్వహించారు. స్థానిక ఎస్ఎస్‌కె బయలురంగ మందిరం దగ్గర నుంచి ప్రారంభమై జడ్పి కార్యాలయం వరకు చేరుకొని ధర్నా నిర్వహించారు. రాష్ట్రీయ కిసాన్ సంఘం అధ్యక్షులు నాగభూషణ్‌రెడ్డి, డాక్టర్ జి.వెంకట్రామయ్యలు మాట్లాడుతూ.. పావగడ తాలూకాలోని ప్రజలు ఫ్లోరైడ్ నీటితో అనేక ఇబ్బందులు పడుతున్నారని తాగునీటి కోసం తాలూకాలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. దాని ఫలితమే తుంగభద్ర నది నీటిని పావగడకు విడుదల చేసేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకొని 2,352 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. పనులు కూడా ప్రారంభించారని కానీ కాంట్రాక్టర్లు ఇంజినీర్లు నిర్లక్ష్యంతోనే పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు. త్వరలోనే పనులను పూర్తి చేసి రెండు నెలలోపు పావగడకు తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకు మహిళా అధ్యక్షులు రత్నమ్మ, అన్నపూర్ణమ్మ, కొడిమడుగు గాయత్రి కెఆర్‌పిపి నాయకుడు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ అమలు చేయాలని రైల్వే కార్మికుల దీక్ష

గుత్తి, జనవరి 8 ప్రభాతవార్త


కార్మికులు నిరాహారదీక్ష చేస్తున్న దృశ్యం

రైల్వే కార్మికులకు నూతన పెన్షన్ విధానం రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం దక్షిణమధ్యరైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్ష చేపట్టారు. స్థానిక డీజిల్‌షెడ్ సమీపంలో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షాశిబిరంలో నాయకులు మాట్లాడుతూ 2024 జనవరిని బ్లాక్‌డేగా పరిగణిస్తున్నామన్నారు. నూతన పెన్షన్ ద్వారా కార్మికులకు కనీసం 3 వేలు కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రం స్పందించి పాత పెన్షన్ అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో కార్యదర్శి సుభాష్‌బాబు, కుళ్లాయప్ప, రాజశేఖర్‌రెడ్డి, చైర్మన్ సుధాకర్, కృష్ణమోహన్, నారాయణ, వేణుగోపాల్, గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తికోట క్యాలెండర్ ఆవిష్కరణ

గుత్తి, జనవరి 8 ప్రభాతవార్త


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను సోమవారం గుత్తికోట రైల్వేస్టేషన్‌లో డీజిల్‌షెడ్ డిఎంఇ ప్రమోద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటలోని చారిత్రక కట్టడాలు, సమీపంలోని పర్యాటక ప్రాంతాలతో రూపొందించిన క్యాలెండర్ ద్వారా పర్యాటక విశేషాలు తెలుస్తాయన్నారు. ఈ కార్య క్రమంలో గుత్తికోట సంరక్షణ సమితి విజయభాస్కర్ చౌదరి, రైల్వే అధికారులు విజయానంద్, మహేష్, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సమితి గౌరవాధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షులు సుధాకర్‌నాయుడు, చిరంజీవి, వెంకటేష్, మాజీ ఎన్‌జిఒ అధ్యక్షులు మల్లి కార్జున, న్యాయవాది గంగాధర్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్, శ్రీధర్‌గౌడ్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమేధలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

గుత్తి, జనవరి 8 ప్రభాతవార్త


విద్యార్థులు భోగిమంటలు వేసిన దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి పాఠశాలలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం శ్రీమేధ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ముందస్తుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా భోగిమంటలు వేశారు. హరిదాసుతో పాటు సాంప్రదాయ దుస్తులతో నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్‌బషీర్, హెచ్ఎం సల్మాబేగం, మహేశ్వర్‌రెడ్డి, లావణ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు పంపిణీ

అగళి, జనవరి 8 ప్రభాతవార్త


అక్షింతల పంపిణీకోసం ప్రత్యేక సమావేశం

ఈనెల 22వ తేది అయోధ్యలో రాముల వారి విగ్రహాన్ని ప్రతిష్టించడం, రామాలయాన్ని ప్రారంభించడం జరుగుతుంది. అయోధ్య నుంచి అక్షింతలతోపాటు రాముల వారి చిత్రపటాలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండలానికి పంపించడంజరిగింది. సదరు అక్షింతలను,చిత్రపటాలను ఇంటింటికీ పంపిణీ చేయడానికి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాముల వారి ప్రతిమ ప్రారంభించిన రోజు ప్రతి ఇంటిలోనూ దీపాలు వెలిగించాలని రామజపాన్ని జపించాలని ఆకాంక్షించారు. శ్రీరామమంత్రం తారక మంత్రమని, దానికి బలీయమైన శక్తి ఉందన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడి వర్కర్లు నిరసన

**- మద్దతు తెలుపిన టిడిపి నాయకులు**

అమరాపురం,జనవరి 8,ప్రభాతవార్త:


సమ్మెకు మద్దతు తెలుపుతున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు అంగన్వాడి వర్కర్లు ఆయాలు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు ఎదావిధిగా సోమవారం కూడా కొనసాగింది. సిఐటియు ఆధ్వర్యంలో నిరవదిక సమ్మెను అంగన్వాడి వర్కర్లు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి టిడిపి పార్టీ రాష్ట్ర వక్కలిగ సాధికారిత సంఘం అధ్యక్షులు విఎం పాండురంగప్ప,జిల్లా తులుగురైతు కార్యదర్శి ఉగ్రనరసింహ,మాజి ఎంపిపి అశ్వర్థనారాయణ, ఆదినారాయణ,రాజగోపాల్,ప్రకాష్ తదితరులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్లు ఆయాల నిరసనను ఉద్దేసించి వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారిని మభ్యపెట్టడంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందులో అంగన్వాడి వర్కర్లను కకూడా నిలువునా మోసగిస్తున్నట్లు ఆరోపించారు.ఎల్ల వేళల టిడిపి పార్టీ మీకు అండగా ఉంటుందని వారు తెలిపారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే దాకా ఈ సమ్మెను అపే ప్రసక్తే లేదు అని అంగన్వాడి యునియన్,సిఐటియు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ముఖ్య నాయకులు మాజీ ఎంపిటిసి లింగరాజు.వలస శివకుమార్. ఈశ్వరప్ప,రంగాపురం నాగరాజు,త్రిల్లర్ మంజు,బీమరాజు,ఎంపిటిసి నాగోజి,నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మెడకు ఉరితాళ్ళు బిగించుకొని అంగన్‌వాడీల వినూత్న నిరసన..!

**-సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె విరమించమని స్పష్టీకరణ**

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త


మెడకు ఉరితాళ్ళు బిగించుకొని వినూత్నంగా నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మెడకు ఉరితాళ్ళు బిగించుకొని అంగన్‌వాడీలు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వేతనాలు పెంచాలని, సుప్రీం తీర్పు మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 27వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ఉదయం సమ్మె శిబిరంలో ఉరితాళ్ళు బిగించుకొని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తమకు సామూహిక ఆత్మహత్యలే శరణ్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సమ్మె పరిష్కరించమంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తూ సమ్మెపై ఎస్మా ప్రయోగించడం దారుణమన్నారు. ఇలాంటి బెదిరింపులకు జంకే ప్రశ్నే లేదని తమ సమస్యలన్నీ పరిష్కారం అయ్యేంత వరకు ఎన్నిరోజులైనా సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా మానవతా దృక్పదంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోండి

**అధికారులకు వినతిపత్రం అందించిన నేతలు**

గుమ్మఘట్ట, జనవరి 8 ప్రభాతవార్త


అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండలం పరిసర ప్రాంతాల్లో వర్షాలు లేక రైతులు తీవ్ర నష్టపోతున్నారు. ఈ సంవత్సరంలో పండిన పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయినారు. కొంత మేరకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక దళారుల చేతుల్లో నష్టపోతున్నారని రాయలసీమ కమ్యునిస్టు పార్టీ నేత ఆంజినేయులు పేర్కొన్నారు. ఈ వ్యవస్థను రూపుమాపి రైతులను ఆదుకోక పోతే రైతులు ఆత్మహత్య చేసుకోకవడం జరుగుతుంది. ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు వారి పొలాల్లోనే పనులు కల్పించి రోజూ వేతనం కింద రైతులను ఆదుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని మరింత పటిష్టంగా చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులకు సంవత్సరమునకు 70వేలు పని కల్పించి రోజుకు 600లు చొప్పున ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ పనిదినాలను పెంచి ప్రతి రైతుకు 50 రోజులు వారి పొలాల్లోనే పని చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు పొలాలు మరింత అభివృద్ధి జరగాల్సి తద్వారా ఉపాధిహామీ పనులను రైతులకు వారి పొలాల్లోనే బాగు చేసుకునే అవకాశం కల్పించాలని రాయలసీమ కమ్యునిస్టు పార్టీ కోరుతున్నట్లు వినతిపత్రం అందించారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ ముగ్గురికి తీవ్ర గాయాలు

ధర్మవరం, జనవరి 8 ప్రభాతవార్త




ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలైన దృశ్యాలు

పట్టణంలోని లక్ష్మి చెన్నకేశవపురం పార్కు గేటు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు లక్ష్మి చెన్నపకేశవపురంకు చెందిన శ్రీరాములు (58) తన భార్య మంగమ్మతో కలిసి పట్టణంలోని మార్కెట్ వె ళ్లి సరుకులు తీసుకొని ఇంటికి ద్విచక్ర వాహనంలో వస్తూ ఉండగా, ఎర్రగుంట పార్కు వద్ద మోటమర్ల వైపు నుంచి ద్విచక్ర వాహనంలో తాడిమర్రి మండలం నార్సింపల్లికి చెందిన శేఖర్ అనే 17 సంవత్సరాల యువకుడు ఢీ కొనడంతో శ్రీరాములకు అతని భార్య మంగమ్మతో పాటు ఢీ కొన్న శేఖర్‌కు కూడా తకు తీవ్ర గాయాలు కావడంతో, స్థానికులు గమనించి శ్రీరాములును అతని భార్య మంగమ్మతోపాటు శేఖర్‌ను కూడా వైద్యం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

అమరాపురం,జనవరి 8,ప్రభాతవార్త:


బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటి దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్యక్షులు జయకుమార్,తెలుగు యువత జిల్లా కార్యదర్శి శివకుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేసే విధంగా రైతులు,నిరుద్యోగి యువతి,యువకులు అన్ని వర్గాల ప్రజలకు మేలుచేకూర్చాలనే సంకల్పంతో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.వీటిని ప్రతి ఒకన్కరూ ప్రజలకు తెలుయజేసి తెలుగుదేశం పార్టీ ఆధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధికర ప్రతినిధి దాదు,క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్,యునిట్ ఇంచార్జ్ రఘు,నవీన్, శివకుమార్,మంజు,శ్రీనివాస్,భూత్ కన్వీనర్‌లు సందీస్,శివకుమార్, విధ్యాసాగర్ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గన్నారు.

## 3వేల రూపాయల పెన్షన్ పంపిణీ


అగళి, జనవరి 8 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రభుత్వం వృద్ధులకు, అంగవైకల్యులకు, దివ్యాంగులకు నెలకు రూ.3వేలప్రకారం పెన్షన్‌పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. దశల వారీగా పెన్షన్ పంపిణీ చేసి జనవరి నెల నుంచి ఒక్కొ వృద్ధురాలికి రూ.3వేల రూపాయలప్రకారం పెన్షన్‌పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిపిరేణుకా కామరాజు, ఎంపిడిఒ రవిప్రసాద్‌లు పంపిణీ ప్రారంభించారు. దీంతోపాటు కొత్తగా పెన్షన్ మంజూరైనవారికి కొత్తగా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. మండలంలో ప్రతినెల కోటి 60 లక్షల 75 వేల రూపాయలను పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. కొత్తగా మ ంజూరైన వారికి కొన్ని పంచాయితీల్లో 20 మంది దరఖాస్తు చేసుకుంటే 5 మందికి నలుగురికి పెన్షన్ మంజూరు అయింది. విడతల వారీగా ఈ నెలలోనే మంజూరైన వారికి పెన్షన్ పంపిణీ జరుగుతుందని ఎంపిపి తెలిపారు. ఆరు నెలలకోసారి కొత్తగా పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ అందిస్తున్నారు.

## నాలుగు కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక

చెన్నేకొత్తపల్లి, జనవరి 8 ప్రభాతవార్త


పార్టీ కండువాతో పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మండలంలోని న్యామద్దెల పంచాయితీ పరిధిలోని చిన్నపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు బొగ్గు శ్రీరాములు, బొగ్గు నరసింహులు, గొల్ల దామోదర్, ఎం.ముత్యాలప్ప, వారి అనుయాయులు, నాలుగు కుటుంబాలు, ఎల్.నారాయణచౌదరి అలాగే చెన్నేకొత్తపల్లి మండల తేదేపా నాయకుల ఆధ్వర్యంలో సోమవారం అనంతపురంలోని పరిటాల సునీత క్యాంపు కార్యాలయంలో తేదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత, పార్టీలోకి చేరిన వారికి తేదేపా కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పరిటాల సునీత ఎన్నో అభివృద్ధి, కార్యక్రమం చేపట్టిందన్నారు. పరిటాల సునీతతో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు.

## పట్టణంలో ముగిసిన పరిటాల పాదయాత్ర

ధర్మవరం, జనవరి 8 ప్రభాతవార్త


మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

పట్టణంలో ఐదు రోజులపాటు 40 వార్డులను ప్రజలను కలుస్తూ సాగిన పాదయాత్రలో సహకరించిన ధర్మవరం పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ చివరి రోజు ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానంతో చేనేత పరిశ్రమను అభివృద్ధికి కృషి చేసుకున్న కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటానన్నారు. అదే విధంగా మ హిళల కోసం గార్మెంట్స్ పరిశ్రమలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అరాచకాలకు అడ్డుకట్ట వేసి ధర్మవరాన్ని ప్రశాంతంగా ఉంచుతానని ఎమ్మెల్యే కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ సక్రమంగా నిర్వహిస్తే నాకెందుకు ఇన్ని సమస్యలు వినిపిస్తాయని ఆయన అన్నారు. రాజకీయాల్లోకి చేనేత వ్యాపారులను లాగి ఇబబ oదిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకోని పరిస్థితుల్లో ధర్మవరం చ్చాను, మీ సహాయ సహకారాలు అందించండి మీకు అండగా నిలబడతానని శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి కమతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్‌కుమార్, పురుషోత్తంగౌడ్, సనత్‌కుమార్, కరెంట్ ఆది, కేశిగాళ్ల శ్రీనివాసులు, కత్తుల బాబ్జి అనంతయ్య, ఫణికుమార్, మాధవరెడ్డి, పరిసె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడించిన మున్సిపల్ కార్మికులు

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త


కలెక్టరేట్ ఎదుట బైఠాయించి మున్సిపల్ కార్మికులు, నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు తమ ఉద్యమం ఆపమని సోమవారం మున్సిపల్ కార్యాలయం నుండి కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడించారు. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల నుండి కార్మికులు తరలివచ్చి తమ డిమాండ్లను ఎకరువు పెట్టారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందిగా అడుగుతున్నామని,గత 14 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంచిమకుట్టినట్లు కూడా భావించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతరం కలెక్టర్‌లోకి వెళ్ళిన ముఖ్య నాయకులు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్, మున్సిపల్ కార్మిక యూనియన్ కార్యదర్శి లక్ష్మినారాయణ, గంగాద్రి, సాంబశివ, ధర్మవరం, హిందూపురం పెనుకొండ, కదిరి, పుట్టపర్తి మున్సిపాలిటీల కార్మికులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్రైనేజీ కార్మికులు పాల్గొన్నారు.

## శంకర్‌నారాయణ సేవలు అమూల్యం

పుట్టపర్తి, జనవరి 8, ప్రభాతవార్త


శంకర్‌నారాయణను సన్మానిస్తున్న అతిథులు దృశ్యం

గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ డా.శంకర్‌ఆరాయ సేవలు అమూల్యమైనవని పుట్టపర్తి డిఎస్‌పి వాసు దేవన్ ప్రశంసించారు. సోమవారం సాయంత్రం సిద్ధార్థ కోచింగ్ సెంటర్‌లోని ఎంఇఒ బొల్లె ప్రసాద్ అధ్యక్షతన శంకర్‌నారాయణకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమాఇకి డిఎస్‌పితో పాటు పుడా మాజీ చైర్మన్ కోటా సత్యం, ఆల్ట్రావిజన్ కేర్ ఆసుపత్రి చైర్మన్ డా.బొగ్గు సురేష్, న్యాయవాది హరికృష్ణ, కరస్పాండెంట్ వల్లం రమేష్ బాబులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఢిల్లీలోని సోక్రటీస్‌సోషియల్ రీసెర్చ్ యూనివర్శిటీ ఇటీవల అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్ 2023 అవార్డును ప్రదాం చేసిన సందర్భంగా శంకర్‌నారాయణను అతిథులుగా ఘనంగా సత్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, ధర్మాన్ని, వృక్షాన్ని మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయని, శంకర నారాయణ లెక్కల మాస్టారు కాదు మొక్కల మాస్టారంటూ చమత్కరించారు. ఆయన అకింత భావంతో లక్షలాది మొక్కలు నాటి కరువుజిల్లాకు తన వంతు సేవ చేస్తున్నారని, గోరంట్ల పట్టణ నడిబొడ్డున ఉన్న ఒక మహావృక్షంపేరు చెప్పగానే దానిని నాటికాపాడిన శంకర్‌నారాయణ గుర్తుకు వస్తారన్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటేలా తాను 30 యేళ్ళుగా ప్రతి పాఠశాలలో కృషి చేశారని, అమెరికాలో ఆక్సిజన్ డబ్బులు చెల్లించి కొంటున్నారని, భారత దేశంలో ఆ దుస్థితి రాకుండా ఉండాలంటే చెట్లు పెంచి ప్రాణవాయువు నిల్వ ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త చంద్రశేఖర్, గ్రీన్ భారత్ ఫౌండేషన్ సమన్వయకర్తలు వెంకటరత్నం, సుగుణ, ప్రకృతి నాగరాజు, సుకుమార్, గుప్త, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకై దరఖాస్తులకు ఆహ్వానం

పుట్టపర్తి, జనవరి 08, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంసపాధ్వర్యంలో ప్లాస్టింగ్ వర్క్, సెరామిక్ వర్క్, బిల్డింగ్ ఫ్రేమ్ వర్క్, ఐరన్ బెండింగ్ నందు ఇజ్రాయిల్ దేశంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి అబ్దుల్ ఖయ్యూం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు అభ్యర్థులు 8వ తరగతి మరియు అంతకంటే ఎక్కువ చదివిన వారు,ఇంగ్లీష్ భాషనందు అవగాహన, వయస్సు 21 నుండి 45 సంవత్సరాల మధ్యలో ఉన్నవారు 3 సంవత్సరాల అనుభవం కలిగిన వారు అర్హులుతు ఇతర వివరాలకు 998885335, లేదా 9398643930 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

07ATP08_07ATP08.qxd 08-01-2024 PM 10:41 Page 1



## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు



శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన ← దృశ్యం

శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని అలంకరించిన దృశ్యం →



**తాడిపత్రిఅర్బన్, జనవరి 8 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## 34వవార్డులో పర్యటించిన సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 8 ప్రభాతవార్త**



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

పట్టణంలోని 34వవార్డులో సోమవారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పర్యటి ంచారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాల లబ్ధిని వివరించడంతో పాటు ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఫించన్లు అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. రానున ్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెన్నాసిమెంట్స్‌లో ముగ్గుల పోటీలు



ముగ్గులు వేసిన దృశ్యం

**తాడిపత్రిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపంలోని పెన్నాసిమెంట్స్‌లో సోమవారం పెన్నా రిక్రియేషన్ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా లేడీస్‌క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలైన రంగవల్లులు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు మరువకూడదని ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో్ల ప్రతిభ చూపిన వారికి బహుమతులను న్యాయనిర్ణేతలు అందచేశారు. ఈ కార్యక్రమానికి చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలను కంపెనీ ఉద్యోగులు, కాలనీవాసులు ఆసక్తిగా తిలకించారు.

## చిన్నపొలమడలో సాయిప్రతాప్‌రెడ్డి పర్యటన



వృద్ధురాలికి పథకాలను వివరిస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపొల మడ గ్రామంలో యువనాయ కులు కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి సోమవారం పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరించారు. అనంతరం ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫించన్లు సక్రమంగా అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున ్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం

**పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండలంలోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 13 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఎంవి సుబ్బయ్య, ఎం.గంగాధర్, రమేష్‌శెట్టి, ఆర్.ఓబులేసు, ఒ.విష్ణువర్ధన్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, కె.రామచంద్రారెడ్డి, ఎం.గోపాల్‌రెడ్డి, బిజెపి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



ఎమ్మెల్యే బాలకృష్ణను సన్మానించిన రామాంజులనాయుడు

**అమడగూరు, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని నిలువురాతిపల్లి గ్రామానికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజుల నాయుడు సోమవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే తన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారని, రానున్న ఎన్నికల్లో చురుగ్గా పనిచేస్తూ పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని సూచించినట్లు రామాంజులనాయుడు తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో తెదేపాను ఆదరించండి

**- జె.సి అశ్మిత్‌రెడ్డి**



వార్డులోని వారిని పలుకరిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 8 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని ఆదరించాలని ఆ పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన పట్టణంలోని 24వవార్డులోని అంబాభవానివీధి, శాస్త్రినగర్, కెవి రెడ్డినగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, జనసేన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రశాంతంగా జీవించాలి - ఎస్ఐ



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ దిలీప్‌కుమార్

**పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త**

గ్రామాల్లో గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని ఎస్ఐ దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కందికాపుల, చింతకుంట గ్రామాలను సోమవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ఎటువంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా వుండాలన్నారు. అదేవిధంగా అక్రమంగా మద్యం విక్రయించడం, మట్కా, గుట్కా, క్రికెట్ బెట్టింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా వుండాలన్నారు. సైబర్ నేరాలు, డయల్ 100 గురించి గ్రామస్తులకు ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడరాదు



విద్యార్థులకు అవగహన కల్పిస్తున్న ఎస్ఐ

**పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త**

విద్యార్థులు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడరాదని ఎస్ఐ దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని శనగలగూడూరు గ్రామంలోని జెడ్‌పి హైస్కూల్‌లోని విద్యార్థులకు సోమవారం ఆయన ఈవ్‌టీజింగ్‌పై అవగాహన కల్పించారు. ఈవ్‌జీటింగ్‌కు పాల్పడడం నేరమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను చేరాలన్నారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇబ ్బందులు ఎదురైతే తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించి ఆ ఇబ్బందులను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకరావాలని ఆయన తెలియచేశారు.

## 10 మద్యం బాటిళ్లు స్వాధీనం

**యల్లనూరు, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని 85 నిట్టూరు గ్రామానికి చెందిన మండల నరేంద్ర అనే వ్యక్తి వద్ద నుండి సోమవారం 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి నరేంద్రను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

## 11 మంది రౌడీషీటర్ల బైండోవర్

**పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది రౌడీషీటర్లను సోమవారం బైండోవర్ చేయించినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ఆయా గ్రామాల్లోని రౌడీషీటర్లను బైండోవర్ చేయించినట్లు ఎస్ఐ తెలిపారు.

## రాయలసీమ స్కూల్‌లో ముగ్గుల పోటీలు





ముగ్గులను పరిశీలిస్తున్న కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి, గెలుపొందిన వారికి బహుమతులు అందచేస్తున్న రమేష్‌రెడ్డి

**పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని రాయలసీమ స్కూల్‌లో సోమవారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల విద్యార్థుల తల్లులే కాకుండా ఆసక్తిగల వారు విరివిగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి పాఠశాల కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి బహుమతులు అందచేశారు. ఇందులో భాగంగా తల్లుల విభాగంలో మొదటి బహుమతి బి.శ్రీదేవి, రెండవ బహుమతి పి.శ్రీదేవి, మూడవ బహుమతి ఎం.భవాని సాధించారు.

అలాగే టీచర్స్ విభాగంలో మొదటి బహుమతి పి.మోహిని, రెండవ బహుమతి పి.హేమలత, మూడవ బహుమతి కె.మారుతి సాధించారు. ముగ్గుల పోటీలను తిలకించేందుకు వచ్చిన ప్రజలకు పాఠశాల కరస్పాండెంట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## పారిశుద్ధ్య కార్మికులు జీతాలు చెల్లించాలి

**- సిఐటియు నాయకులు**



కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న కార్మికులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 8, ప్రభాతవార్త**

పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలను తక్షణం చెల్లించాలని సిఐటియు నాయకులు శ్రీరాములు, కుళ్లాయప్పలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పంచాయితీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికులతో తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ... రెక్కాడితే గాని డొక్కాడని సామన్య పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం సకాలంలో వేతనాలు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం అడుతోందన్నారు. చాలీ చాలని జీతాలతో వారి కుటుంబాల్ని పోషించుకుంటూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. 13 నెలల స్వచ్ఛభారత్, 8 నెలల పంచాయితీ కార్మికులకు గత జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం చోద్యం చూసో్తందన్నారు. జీతాల బిల్లులు పెట్టకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించాలని లేకపోతే ఆందోళనా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ రామనాథరెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు.

## రాష్ట్రం అభివృద్ధికై సిఎంగా బాబు ఉండాలి



బాబు షూరిటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 8, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండాలని టిడిపి నాయకులు ప్రజలకు తెలియచేశారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సోమవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. మినీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను క్లుప్తంగా వివరించారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి పడకేసిందన్నారు. ఒ వైపు సంక్షేమం పేరుతో బటన్ నొక్కి మరో వైపు ధరలపెంచి ప్రజల నెత్తిన శఠగోపం పెడుతున్నాడన్నారు. ఎక్కడా అభివృద్ధి జాడలేదని గత టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మాత్రమే కన్పిస్తోందన్నారు. యువతకు ఉపాది కల్పించేందుకు ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి లక్ష ఉద్యోగాలు ఇస్తానన్న జగన్ హామీ ఎమైందని ప్రశ్నించారు. అంతే కాకుండా సంపూర్ణ మద్యపానం చేసి ఎన్నికలకు వెళతానన్నాడని ఆ మాటను జగన్ గాలికి వదిలేశాడన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌కు తగిన గుణపాఠం చెబితేనే అందరూ సుభిక్షంగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మండోజి ఆరిఫ్‌ఖాన్, మైనార్టీ సెల్ మండల కన్వీనర్ మహమూద్‌లి(షాను), ఎస్సీ సెల్ మోపూరి అంజినప్ప, సోము తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని విజయవంతం చేయండి

**- వడ్డెర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల జయరాం**



సమావేశంలో మాట్లాడుతున్న జయరాం

**ఓబుళదేవరచెరువు, జనవరి 8, ప్రభాతవార్త**

స్వాతంత్ర సమర యోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతిని విజయవంతం చేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాం పిలుపునిచ్చారు. స్థానిక వడ్డెర సంఘం కార్యాలయం జయరాం విలేకరులతో మాట్లాడుతూ..... వడ్డే ఓబన్న జయంతి వేడుకలను స్థానిక వడ్డెర సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. వడ్డె ఓబున్న జయంతి వేడుకల్లో అత్యధిక సంఖ్యలో వడ్డెర్లు పాల్గొని వడ్డెర జాతి ఐక్యతను చాటుదాం అన్నారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న వడ్డెర సోదరసోదరీమణులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వడ్డెర సంఘం నాయకులు కొలిమిరాల్లపల్లి సుధాకర్, రామిరెడ్డిపల్లి రమణ, ఉప్పుతోళ్ల రమణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



విద్యార్థులకు స్టడీమెటీరియల్స్ పంపిణీ చేస్తున్న రోటరి క్లబ్ సభ్యులు

**నంబులపూలకుంట, జనవరి 8, ప్రభాతవార్త:**

రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం యూటిఎఫ్ వారి సౌజన్యంతో నంబులపూలకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీక్లబ్ డిస్ట్రిక్ కౌన్సిల్ మెంబర్ కిషోర్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో విధ్య, వైద్యంకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుతుందని, అందులో భాగంగానే ఈ రోజు పేద విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా స్టడీ మెటీరియల్స్ ఇవ్వడం జరుగుతుందనీ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ పేద పిల్లల అభ్యున్నతి కొసం రోటరీ క్లబ్ వారు ముందుకు రావడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా ఎస్‌టియు జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులుయాదవ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజ ప్రగతికి దోహదపడేలా ఉన్నాయనీ, కార్యక్రమాన్ని మరింత విస్తృతపరచాలని సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైస్‌ప్రెసిడెంట్ మహేష్, రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, వెంకటరామిరెడ్డి, షఫీ మొదలగువారు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టం ప్రతులను తగలబెట్టిన అంగన్‌వాడీలు



ఏస్మా చట్ట నోటీసులను తగలబెడుతున్న అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు

**నల్లచెరువు, జనవరి 8, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో సోమవారం ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న మండలాల్లో ఉన్న మండలాల్లో ఉన్న నల్లచెరువు గాండ్లపెంట తనకల్లు మండలాల్లో అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాచట్టం ప్రతులను బస్ట్ాండ్ కూడలి నందు తగలబెట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల, సమస్యలపై గత 27 రోజులుగా వారికి మద్దతుగా పోరాటం చేస్తుంటే ప్రభుత్వానికి ఏ మాత్రం చీమ కుట్టినట్లుగా చలనం లేకుండా పోతుందని, వారి సమస్యలు పరిష్కరించాలని విన్నవించుకుంటుంటే ఏస్మా చట్టాన్ని పెట్టాలని ప్రభుత్వ దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బందులు సృష్టించినా మా సమస్యల్ని పరిష్కరించేంత వరకు సమ్మె జైలుకైన సిద్ధమని, వారి సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కౌన్సిల్ సభ్యులు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## మాజీ వార్డు మెంబర్ అనారోగ్యంతో మృతి



బోజ్జప్ప పార్థీవదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, వైసిపి నాయకులు

**నల్లచెరువు, జనవరి 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి మాజీ వార్డు మెంబర్ బోజ్జప్ప అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి బోజ్జప్ప పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపిపి రమణారెడ్డి, వైఎస్ ఎంపిపి నారాయణస్వామి, మండల కన్వీనర్ హైదర్‌వలి, బిసి స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, జేసిఎస్ మండల కన్వీనర్ రాజప్ప, కార ్యకర్తలు పాల్గొన్నారు.

## కదిరి వైసిపి అభ్యర్థిని కలిసిన ఎంజి.రెడ్డి

**తనకల్లు, జనవరి 8, ప్రభాతవార్త:**



మక్బుల్ భాషాను కలిసి పుష్పగుచ్ఛం ఇస్తున్న పారిశ్రామికవేత్త ఎంజి.రెడ్డి

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజి.రెడ్డి సోమవారం తనకల్లు మండల వైసిపి నాయకులతో కలిసి కదిరి వైసిపి అభ్యర్థి మక్బుల్ బాషాను కదిరిలోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పార్టీని మూడోసారి కదిరి నియోజకవర్గంలో జెండా ఎగురవేయాలని వారు కోరారు. అనంతరం వైసిపి పార్టీ అభ్యర్థి మక్బుల్ బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలని, కలిసి తిరిగి సైనికులుగా పనిచేసి మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డిని సియం చేయాలన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తానని ప్రతి ఒక్కరు నాకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజి.రెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందుగా సంక్రాంతి సంబరాలు



గంగిరెద్దుకు పూజలు నిర్వహిస్తున్న పాఠశాల కరస్పాండెంట్

**తనకల్లు, జనవరి 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లోని శ్రీసరస్వతి విద్యా మందిర్‌లో చైర్మెన్ వై.సనత్‌కుమార్, కరస్పాండెంట్ పిజి నరేష్‌ల ఆధ్వర్యంలో సోమవారం ముందుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ముందుగా ముగ్గుల పోటీలు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దు, భోగిమంటలు, పిల్లలకు భోగిపళ్ళుతో ఆశీర్వదించడం జరిగింది. పాఠశాల విధ్యార్థులు ఆట, పాటలతో సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ

**యల్లనూరు, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాపురం క్రాస్ వద్ద ఎస్ఐ ధరణిబాబు సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా లైసెన్సులు, ఆర్‌సి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సి, లైసెన్స్ తప్పకుండా వుండాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## జూదరుల అరెస్ట్ - రూ.3600 స్వాధీనం

**యల్లనూరు, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామ శివారులో జూదమాడుతున్న వారిని సోమవారం అరెస ్ట చేసినట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3600 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

